జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 20 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 285 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:35 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

**సోనూసూద్ సహా మాజీ క్రికెటర్ల ఆస్తుల అటాచ్**

న్యూఢిల్లీ,డిసెంబర్19(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటులు

మిగతా1 2లో..

## ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

న్యూఢిల్లీ,డిసెంబర్ 19(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు.

మిగతా 2లో..

## బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

**దైవదూషణ పేరుతో హిందూ యువకుడి దారుణ హత్య**

**సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్**



ఢాకా,డిసెంబరు19(ప్రజాజ్యోతి): బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టా÷-గ్గ్÷ట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు

మిగతా 2లో..

## ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు

# పెద్దపీట

**సమస్యలపై వేగంగా స్పందించి.. చర్యలు తీసుకోవాలి**


**వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం**

**పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము**




హైదరాబాద్,డిసెంబర్19(ప్రజాజ్యోతి): ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో

మిగతా 2లో..



## యూపీఎస్సీ ఫలితాల్లో అదిలాబాద్ జిల్లా వాసి ప్రతిభ

- తెలంగాణ నుండి ఎన్నికైన ఒకే ఒక్కడు సాయికిరణ్
- పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపణ

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తాంసి మం డలం పొన్నారి కి చెందిన నో ముల సాయికిరణ్ బుధవారం వెలుబడిన యూపీఎస్సీ ఫలి తాలలో సత్తా చాటాడు. ఇం డియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ( ఐ.ఈ.ఎస్ ) విభాగంలో ఆ లిండియా 82 వ ర్యాంక్ సాదిం చాడు. జూన్ 8 న నిర్వహించి న ప్రిలిమ్స్ కు హాజరు కాగా, ఆగస్టు 10 న మెయిన్స్, నవం బర్ 7 న ఇంటర్వ్యూ కు హాజ రై ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. చివరగా బుధవారం ఫలితాలు రావడంతో ఎంపికయ్యాడు.

మిగతా 12లో..

## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

- 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి



హైదరాబాద్,డిసెంబర్19(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో

మిగతా 12లో..



## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా

# తేనీటి విందు

**సరదాగా ముచ్చిటించుకున్న సభ్యులు**

**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**

**ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా**

**పార్లమెంట్ నిరవధిక వాయిదా**

న్యూఢిల్లీ,డిసెంబర్19(ప్రజాజ్యోతి): పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక

మిగతా 12లో..

## ప్రతి నియోజకవర్గానికి సాగునీరు



- వచ్చే జూన్ నాటికి సీతారామతో నీరు అందిస్తాం
- పాలేరుకు గోదావరి జలాలను రప్పించడమే లక్ష్యం
- జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే సంకల్పంతో పనులు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

ఖమ్మం,డిసెంబర్19(ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రాబోయే జూన్ నాటికి 25 వేల ఎకరాలకు

మిగతా 12లో..

## వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

**గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్,డిసెంబర్19(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల

మిగతా 12లో..

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

**క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు**

**మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం**

**పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం**

నిజామాబాద్ ,డిసెంబర్19(ప్రజాజ్యోతి): బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు

మిగతా 12లో..

## 41మంది మావోయిస్టుల

# లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో ఎర్రగొల్ల రవి?
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



హైదరాబాద్,డిసెంబర్19(ప్రజాజ్యోతి): నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన

మిగతా 12లో..

## పంచాయితీలకు

# సెలవ్ పెట్టండి

**ఎంపిటిసి, జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి**

- గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కేటీఆర్



రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫ్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగ కుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న



సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చుని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

సోనూసూద్, నేహాశర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమీ



చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలు తెలిసే వివిధ సంస్థల ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల స్థిరాస్తిని, సురేశ్‌కు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ వేదికగా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ కోసం సెలబ్రెటీలు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల బెట్టింగ్ యాప్స్ కోసం ప్రమోషన్ చేసిన వారిపై ఈడీ కొరడాఝులిపిస్తుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అధికారులు దూకుడు పెంచారు. పీఎంఎల్ ఏ కేసులో ప్రముఖుల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటికే నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ, తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప, టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, నటి ఊర్వశి రౌతేలా తల్లి ఆస్తులు సైతం అటాచ్ చేశారు.

# శబరిమల బంగారం మాయం కేసు

## ఇడి దర్యాప్తునకు కేసు అప్పగింత

తిరువనంతపురం,డిసెంబరు19(ప్రజాజ్యోతి): శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# మెడికో విద్యారుణం కోసం ఇల్లు తాకట్టు

సిద్దిపేట,డిసెంబర్19(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు. పీజీ వైద్యవిద్య చదువుతున్న ఓ పేద విద్యార్థినికి రుణం కోసం తన ఇంటిని హామీగా పెట్టి రుణం ఇప్పించారు. విద్యార్థిని మమత చదువు కోసం ఏటా రూ.7.50 లక్షలు చెల్లించాలని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఏదైనా ఆస్తి తనఖా పెడితేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు దృష్టికి మమత, ఆమె తండ్రి రామచంద్రం తీసుకెళ్లారు. దీంతో ఆయన సిద్దిపేటలోని తన ఇంటిని తనఖా పెట్టి రూ.20 లక్షల విద్యారుణం ఇప్పించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజు కోసం రూ.లక్ష నగదు అందజేశారు. హరీస్ రావు చొరవతో తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఆయనకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి..

చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.




కమాండెంట్ వారి కార్యాలయం
58వ బెటాలియన్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్
పి.ఓ.-రోయింగ్, జిల్లా-లోయర్ దిబాంగ్ వ్యాలీ (అరుణాచల్ ప్రదేశ్)

ప్రజా సమాచారం

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నెం. 250581863 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అఫ్రోజ్ ఖాన్, తండ్రి లేట్ శ్రీ సబుద్దీన్ ఖాన్, నివాసం: గ్రామం-గాంధీ చౌక్, పి.ఓ.-గాంధీ చౌక్, పి.ఎస్.-ఆదిలాబాద్, జిల్లా-ఆదిలాబాద్ (తెలంగాణ) పిన్-504001, కానిస్టేబుల్/జిడి పోస్టులో నియామకం కోసం 22.01.2025 (ఉదయం)న రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై ఐటిబిపి, పి.ఓ.-పదమత్తూర్, జిల్లా-శివగంగై, రాష్ట్రం-తమిళనాడులో చేరారు. తదనుగుణంగా, కానిస్టేబుల్/జిడి (రిక్రూట్) అఫ్రోజ్ ఖాన్‌ను 58వ బెటాలియన్ ఐటిబిపిలో నియమించడం జరిగింది.

2. నెం. 250581863 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అఫ్రోజ్ ఖాన్, 58వ బెటాలియన్ ఐటిబిపిఎఫ్, 05.07.2025 (మధ్యాహ్నం) నుండి 20.07.2025 (మధ్యాహ్నం) వరకు మధ్యంతర విరామంపై వెళ్లారు మరియు మధ్యంతర విరామం ముగిసిన తర్వాత, అతను 20.07.2025 (మధ్యాహ్నం) నాటికి ఆర్‌టిసి శివగంగైలో రిపోర్ట్ చేయవలసి ఉంది, కానీ అతను నిర్ణీత తేదీన రిపోర్ట్ చేయలేదు మరియు అతని నుండి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరగలేదు. అతను సమర్థ అధికారి అనుమతి లేకుండా 21.07.2025 (ఉదయం) నుండి మధ్యంతర విరామం తర్వాత ఆర్‌టిసి, శివగంగై, ఐటిబి పోలీసు నుండి గైర్హాజరవుతున్నారు. నెం. 250581863 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అఫ్రోజ్ ఖాన్, 58వ బెటాలియన్ ఐటిబిపిఎఫ్‌ను వెంటనే విధులకు హాజరు కావాలని రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై మెమోరాండం నెం. 1326-28 తేదీ 30.07.2025 మరియు 1356-58 తేదీ 09.08.2025 ద్వారా ఆదేశించడం జరిగింది. దీనితో పాటు, అతడిని పట్టుకొని సమీపంలోని ఐటీబీపీ యూనిట్‌కు అప్పగించవలసిందిగా 18.08.2025 నాటి లేఖ నెం.1380-83 ద్వారా ఎస్పీ, జిల్లా- ఆదిలాబాద్ (తెలంగాణ) వారికి అభ్యర్థించడం జరిగింది. అయితే, సదరు వ్యక్తి విధులకు హాజరు కాలేదు, అలాగే గైర్హాజరైన వ్యక్తిని పట్టుకున్నట్లుగా సంబంధిత పోలీసుల నుండి ఎటువంటి సమాచారం అందలేదు.

3. ఐటీబీపీఎఫ్ చట్టం, 1992లోని సెక్షన్ 74(2) నిబంధన ప్రకారం, ఇన్‌స్పెక్టర్ జనరల్, రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై ఐటీబీపీ వారు 08.09.2025 నాటి ఆర్డర్ నెం.4713 ద్వారా విచారణ చేయవల్సిందిగా ఆదేశించారు. విచారణలో అతను దళంలో పనిచేయడానికి ఇష్టపడటం లేదని మరియు ఉద్దేశపూర్వకంగా సెలవు నుండి గైర్హాజరవుతున్నాడని సిఫార్సు చేసింది. అతడిని దళంలో కొనసాగించడం దళ ప్రయోజనాలకు మంచిది కాదు, కాబట్టి, అతడిని దళం నుండి **'పారిపోయిన వ్యక్తి'గా** ప్రకటించవచ్చు. తదనుగుణంగా, ఐటీబీపీ చట్టం-1992లోని సెక్షన్ 74(2) ఉప-విభాగం నిబంధన ప్రకారం, 58వ బెటాలియన్ ఐటీబీపీ వారి 17.11.2025 నాటి ఆర్డర్ నెం.6790-99 ద్వారా, అతను గైర్హాజరైన తేదీ 21.07.2025 (ఉదయం) నుండి అతడిని **'పారిపోయిన వ్యక్తి'** ప్రకటించడం జరిగింది.

4. విచారణ నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన మీదట, దిగువ సంతకం చేసిన వారు తాత్కాలికంగా ఈ నిర్ధారణకు వచ్చారు ఏమనగా, నెం. 250581863 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అఫ్రోజ్ ఖాన్, 58వ బెటాలియన్ ఐటీబీపీఎఫ్, సేవలో/దళంలో కొనసాగడానికి అర్హుడు కాదు మరియు ఐటీబీపీఎఫ్ నియమాలు, 1994లోని నియమం 17తో కలిపి చదవబడిన నియమం 20 నిబంధన ప్రకారం సేవ నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నారు.

5. నెం. 250581863 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అఫ్రోజ్ ఖాన్, తండ్రి స్వర్గీయ లేట్ శ్రీ సబుద్దీన్ ఖాన్, నివాసం: గ్రామం-గాంధీ చౌక్, పోస్ట్-గాంధీ చౌక్, పోలీస్ స్టేషన్-ఆదిలాబాద్, జిల్లా-ఆదిలాబాద్ (తెలంగాణ) పిన్-504001, ఈ నోటీసు ప్రచురించిన 30 రోజులలోపు వ్యక్తిగతంగా హాజరు కావాలని దీని ద్వారా ఆదేశించడమైనది, లేనిచో మిమ్మల్ని సేవ నుండి తొలగించడం జరుగుతుంది.

కమాండెంట్
58వ బెటాలియన్, ఐటిబి పోలీస్ ఫోర్స్
CBC 19112/11/0203/2526



కమాండెంట్ వారి కార్యాలయం
58వ బెటాలియన్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్
పి.ఓ.-రోయింగ్, జిల్లా-లోయర్ దిబాంగ్ వ్యాలీ (అరుణాచల్ ప్రదేశ్)

ప్రజా సమాచారం

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నెం. 250581943 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అంకిత్ సింగ్ తోమర్, తండ్రి శ్రీ ధర్మేంద్ర సింగ్ తోమర్, నివాసం గ్రామము-కుర్షద్ నగర్, సంజయ్ నగర్ ఏపీజే రోడ్, పిఓ-ఆదిలాబాద్, పిఎస్-ఆదిలాబాద్, జిల్లా-ఆదిలాబాద్ (తెలంగాణ) పిన్-504001, కానిస్టేబుల్/జిడి పోస్టుకు నియామకం కోసం 21.01.2025(FN)న రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై ఐటిబిపి, పి.ఓ-పడమత్తూరు, జిల్లా-శివగంగై, రాష్ట్రం-తమిళనాడులో చేరారు. దాని ప్రకారం, కానిస్టేబుల్/జిడి (రిక్రూట్) అంకిత్ సింగ్ తోమర్‌ను 58వ బెటాలియన్ ఐటిబిపిలో నియమించడం జరిగింది. కానిస్టేబుల్/జిడి (రిక్రూట్) అంకిత్ సింగ్ తోమర్ 20.05.2025(FN)న ఎటువంటి సెలవు లేదా సంబంధిత అధికారి అనుమతి లేకుండా రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై ఐటిబిపి నుండి గైర్హాజరయ్యారు.

2. నెం. 250581943 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అంకిత్ సింగ్ తోమర్ 58వ బెటాలియన్ ఐటిబిపిఎఫ్ ను రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై మెమోరాండం నెం. 571-74 తేదీ 17.06.2025 మరియు 3579-82 తేదీ 02.07.2025 ద్వారా తక్షణమే విధులకు హాజరు కావాలని ఆదేశించడం జరిగింది. పై అధికారి తండ్రి శ్రీ ధర్మేంద్ర సింగ్ తోమర్‌ను కూడా సంప్రదించి, తన కుమారుడిని వెంటనే రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగైకి పంపి విధుల్లో చేరేలా చూడాలని కోరడం జరిగింది. ఇది కాకుండా, జిల్లా ఎస్పీ-ఆదిలాబాద్ (తెలంగాణ)కు లేఖ నెం. 1076-79 తేదీ 17.07.2025 ద్వారా అతడిని పట్టుకొని సమీపంలోని ఐటిబిపి యూనిట్‌కు అప్పగించాలని అభ్యర్థించడం జరిగింది. కానీ సదరు వ్యక్తి విధులకు హాజరు కాలేదు, అలాగే గైర్హాజరైన వ్యక్తిని పట్టుకున్నట్లు సంబంధిత పోలీసుల నుండి ఎటువంటి సమాచారం అందలేదు.

3. ఐటిబిపిఎఫ్ చట్టం, 1992లోని సెక్షన్ 74(2) నిబంధన ప్రకారం, ఇన్‌స్పెక్టర్ జనరల్, రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ శివగంగై ఐటిబిపి వారిచే ఆర్డర్ నెం. 4683 తేదీ 04.09.2025 ద్వారా విచారణ కోర్టుకు ఆదేశించబడింది. విచారణ కోర్టు తన విచారణలో, అతను దళంలో పనిచేయడానికి ఇష్టపడటం లేదని మరియు ఉద్దేశపూర్వకంగా సెలవు నుండి గైర్హాజరవుతున్నాడని సిఫార్సు చేసింది. అతనిని దళంలో కొనసాగించడం దళం యొక్క ప్రయోజనాలకు మంచిది కాదు, కాబట్టి, అతనిని దళం నుండి **'పారిపోయిన వ్యక్తి'** ప్రకటించవచ్చు. తదనుసారం, ఐటిబిపి చట్టం-1992లోని సెక్షన్ 74(2)లోని నిబంధన ప్రకారం, 58వ బెటాలియన్ ఐటిబిపి ఆర్డర్ నెం. 6781-90 తేదీ 17.11.25 ద్వారా, అతను 20.05.2025 (ఉదయం) నుండి గైర్హాజరైన తేదీ నుండి **'పారిపోయిన వ్యక్తి'** ప్రకటించబడ్డాడు.

4. కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన మీదట, దిగువ సంతకం చేసిన వారు తాత్కాలికంగా ఈ నిర్ధారణకు వచ్చారు, నెం. 250581943 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అంకిత్ సింగ్ తోమర్, 58వ బెటాలియన్ ఐటిబిపిఎఫ్ సేవలో/దళంలో కొనసాగడానికి అర్హుడు కాదు మరియు ఐటిబిపిఎఫ్ నియమాలు, 1994లోని నియమం 17తో కలిపి చదవబడిన నియమం 20లోని నిబంధన ప్రకారం సేవ నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నారు.

5. నెం. 250581943 కానిస్టేబుల్ (జిడి) (రిక్రూట్) అంకిత్ సింగ్ తోమర్ తండ్రి శ్రీ ధర్మేంద్ర సింగ్ తోమర్, నివాసం: గ్రామం- సంజయ్ నగర్ ఏపీజే రోడ్, కుర్షేద్ నగర్, పోస్ట్-ఆదిలాబాద్, పిఎస్-ఆదిలాబాద్, జిల్లా-ఆదిలాబాద్ (తెలంగాణ) పిన్-504001ని ఈ నోటీసు ప్రచురించిన 30 రోజులలోపు వ్యక్తిగతంగా హాజరు కావాలని దీని ద్వారా ఆదేశించడమైనది, లేనిచో మిమ్మల్ని సేవ నుండి తొలగించడం జరుగుతుంది.

కమాండెంట్
58వ బెటాలియన్, ఐటిబి పోలీస్ ఫోర్స్
CBC 19112/11/0204/2526

# విపత్తుల సమయంలో రక్షణ చర్యలకు ప్రణాళికలు రూపొందించుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు






**కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలు ఆస్తులను రక్షించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. హైదరాబాద్ నుండి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్ విద్యుత్ వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ ప్రజా రక్షణపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాల సమయంలో కాలంతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా వచ్చే వర్షాలు, తద్వారా వచ్చే వరదల వలన ప్రజల ప్రాణం, ఆస్తి నష్టం సంభవిస్తున్నందున, పరిశ్రమలలో జరిగే ప్రమాదాల వల్ల జరుగుతున్న ఘటనలలో ప్రజలను రక్షించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు, వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించేటప్పుడు ప్రజల ఆస్తులను, ప్రాణాలను రక్షించడానికి అవసరమైన ఏర్పాట్ల కొరకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలను సురక్షితంగా కాపాడి వారికి పునరావాసం కల్పించడం, తక్షణ వైద్య సేవలు అందించడం ఇతర అంశాలలో నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరదలు సంభవించేటప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జాతీయ విపత్తు రక్షణా బృందం, రాష్ట్ర విపత్తు రక్షణ బృందాల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి లక్ష్మీనారాయణ, అగ్నిమాపక శాఖ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడపై కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం



- టీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం : సింగరేణి సంస్థ నిర్వీర్యానికి శ్రీకారం
- మణుగూరు పీకే ఓసి ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి
- జెన్కో పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి
- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)

**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** గత టీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, సింగరేణి సంస్థ నిర్వీర్యానికి శ్రీకారం చుట్టు తున్నదని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్ ) నాయకులు ఆరోపించారు .బి ఎం ఎస్ భవన్ లో శుక్రవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశము కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పి .మాధవ నాయక్ ఏ బి కె ఎం ఎస్ కార్యదర్శి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి–2 డీప్ సైడ్ (ఎక్స్టెన్షన్) బొగ్గు బ్లాక్ విషయంలో, సింగరేణిని పక్కన పెట్టి జెన్కోను ముందుపెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరిగిన ప్రత్యక్ష దాడిగా బీఎంఎస్ అభివర్ణించారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను ప్రైవేటు జన్కో పేరుతో కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి జరిగిన నష్టాన్ని కార్మికులు మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజలంతా చూశారని, అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో కూడా అమలు చేయాలనే ప్రయత్నం కార్మికుల ఉపాధిని, సంస్థ భవిష్యత్తును, రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టడమేనని బీఎంఎస్ స్పష్టం చేస్తోందన్నారు .మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, “సింగరేణి బొగ్గు బ్లాక్ వేలాల్లో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. అలాగే, గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటల్లో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారన్నారు. అదే సమయంలో, ఎఐటియుసి గుర్తింపు సంఘం, ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘం, సిఎంఓఎఐ అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కూడా, వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పారన్నారు.

ఇంత స్పష్టమైన ప్రకటనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ వైఖరికి పరాకాష్ట కాదా? అని బీఎంఎస్ ప్రశ్నిస్తోందన్నారు. సింగరేణి పరిరక్షణ పేరుతో ఎఐటియుసి, ఐఎన్‌టీయూసీ సంఘాలు ఇప్పుడు “ఐక్య పోరాటాలు” అంటూ కొత్త నాటకాలకు తెరలేపడం పూర్తిగా కార్మికులను మోసం చేయడమేనని బీఎంఎస్ ఆరోపిస్తోంది. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచి బొగ్గు గనులు సాధిస్తామని ప్రగల్భాలు పలికిన ఈ సంఘాలు, అధికారం చేజిక్కిన తర్వాత అధికార పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల నమ్మకాన్ని తాకట్టు పెడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, సింగరేణికి న్యాయం చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం నిజంగా తలుచుకుంటే, బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొని సింగరేణికి రావాల్సిన ప్రతి బొగ్గు బ్లాక్‌ను సాధించగల శక్తి ఉందన్న విషయం కార్మికులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. కావున బీఎంఎస్ స్పష్టంగా హెచ్చరిస్తోందని, మణుగూరు పీకే ఓసి ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే వేలంపాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని, జెన్కో వేలంపాటల్లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే అన్ని నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని, సింగరేణి మనుగడపై రాజీ పడితే, కార్మికుల నుంచి తీవ్ర ఉద్యమాలు తప్పవన్నారు. సింగరేణి సంస్థను నాశనం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఎంఎస్ సహించదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ టిఎస్ పవన్ కుమార్, యూనియన్ ఉపాధ్యక్షులు రాంసింగ్, నాయకులు మొగిలిపాక రవి, ఎం శ్రీనివాస్, బాలకృష్ణ, ఠాగూర్, రంజిత్, మోహన్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి






తీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్

**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల, పశుసంవర్ధక, పోలీస్, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పనపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు, ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్ వ్యవస్థ, అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని, జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టవలసిన రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీన అన్ని జిల్లాలలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల రక్షణ దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో బీజేపీ విజయకేతనం

- సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు ఆత్మీయ సన్మాన సభ
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు
- అత్యధిక సర్పంచ్ స్థానాలు బహుమానంగా ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు
- ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఏర్పడుతుంది
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల పట్ల రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్ హర్షం వ్యక్తంచేశారు. నేడు జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో గెలుపొందిన అభ్యర్థులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల విశ్వాసంతో అత్యధిక మెజారిటీ సర్పంచ్ స్థానాలు ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గత 2 సం.రాల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో గుర్తులు లేకుండా గెలిచిన వారందరూ తమ పార్టీ మద్దతు దారులే అని చెప్పుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేఖత ఎంత ఉందో స్పష్టమౌతుం దని తెలిపారు. గత 11 సం.రాలుగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం యావత్ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చేయడంతోనే ప్రజలు భారతీయ జనతా పార్టీ నీ విశ్వసిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రజలు అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలిపించి బహుమానంగా ఇచ్చారని తెలిపారు., వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ప్రతి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఇదే తరహాలో ఫలితం ఉంటుందని తెలిపారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గర్భిణీలకు, బాలింతలకు వరం అమ్మఒడి వాహనం 102



**జన్నారం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** గర్భిణీలకు బాలింతలకు 102 అమ్మఒడి వాహనం వరం లాంటిదని పీఎం సామ్రాట్, ఈఎంఈ కొండల్ రావు లు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో గర్భిణీలు బాలింతలకు 10 అమ్మఒడి వాహనాలు సేవలందిస్తున్నాయని, మాతా శిశు మరణాలు తగ్గించడమే 102 అమ్మఒడి వాహనం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అమ్మఒడి వాహనం మహిళలు గర్భిణీ అయినప్పటి నుండి మరియు ప్రసవానంతరం ఇంటి నుండి ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం మళ్లీ తిరిగి సురక్షితంగా ఇంటి వద్ద వదిలిపెడుతుందని అన్నారు. జన్నారం మండలంలో గత నాలుగు నెలల నుండి 1915 మంది గర్భిణీలకు అమ్మఒడి వాహనం ద్వారా సేవలందించామని 102 కెప్టెన్ కొట్టే రవికుమార్ తెలిపారు. ఆగస్టులో 374, సెప్టెంబరు 424, అక్టోబర్లో 510, మరియు నవంబర్లో 617 మంది గర్భిణీలకు అమ్మఒడి వాహనం ద్వారా సేవలందించినట్లు తెలిపారు. పుట్టిన బిడ్డలకు వివిధ నెలల్లో ఇచ్చే టీకాలు కొరకు ఆసుపత్రికి తీసుకెళ్లడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే గర్భిణీలకు అమ్మఒడి వాహనం ఎంతో ఆశగా ఉపయోగపడుతుందని జిల్లా పీఎం సామ్రాట్ మరియు జిల్లా కోఆర్డినేటర్ కొండల్ రావులో తెలిపారు. ఉత్తమ సేవలందించినందుకు గాను 102 కెప్టెన్ కొట్టే రవికుమార్‌ను అభినందించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జన్నారం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లక్సెట్టిపేట ఏ.డి.ఈ ఎం ప్రభాకర్ తెలిపారు. 132/ 33 కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా లక్షెటిపేట, దండేపల్లి మరియు జన్నారం మండలాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ఈ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాలని లక్షెటిపేట ఏడిఈ ప్రభాకర్ రావు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి



**జన్నారం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన జక్కు సుష్మ భూమేష్ లను ఆయన నివాసంలో మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు, లక్షెటిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ కమిటీ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిలువేరు వైకుంఠం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముక్త శ్రీనివాస్ ,మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ల రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో జక్కు సుష్మ భూమేష్ లను పొనకల్ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, గతంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ పొనకల్ గ్రామానికి చేసిన అభివృద్ధి, సేవ మరియు జక్కు సత్తయ్య కుటుంబం చేసిన సేవా కార్యక్రమాలే మళ్లీ వారి కుటుంబానికి చెందిన జక్కు సుష్మ ను గెలిపించడంలో దోహదపడ్డాయని అన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, పొనకల్ గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం జిల్లా నాయకులు జక్కు సత్తయ్య, ద్యావర శెట్టి శ్రీధర్,గోలి చందు, వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్,ప్రధాన కార్యదర్శి జక్కు రమేష్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వాసవీ సేవాదల్ ప్రెసిడెంట్ శీల చంద్ర శేఖర్,బాశెట్టి మనోహర్,జక్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డబ్బులు చెల్లించకపోతే సర్వేలు బంద్

– ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి



**ఆసిఫాబాద్,టౌన్ డిసెంబర్ 19 ప్రజాజ్యోతి :** ఆశా కార్యకర్తలకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీల బిల్లులు వెంటనే చెల్లించకపోతే సర్వేలు నిలిపివేస్తామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి హెచ్చరించారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ధర్నా సందర్భంగా డి.ఎం & హెచ్.ఓ స్పందించి తన పరిధిలోని స్థానిక డిమాండ్లను పరిష్కరిస్తానని, సర్క్యులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు. మిగిలిన డిమాండ్లను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. డిసెంబర్ 18 నుంచి ప్రారంభమైన లెప్రసీ సర్వేకు అదనపు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని జయలక్ష్మి పేర్కొన్నారు. 2023–24 సంవత్సరాలకు సంబంధించిన లెప్రసీ సర్వే బిల్లులు ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఆశాలు వెట్టి చాకిరికి గురవుతున్నారని, పెండింగ్ బిల్లులు విడుదల చేసే వరకు లెప్రసీ సర్వే నిర్వహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## దన్నూరు బి ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

– నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్
– మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు





**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి ని అన్ని విధాలుగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధన్నూర్ బి నూతన సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి వార్డు సభ్యులతో కలిసి బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు లను మర్యాద పూర్వకంగా కలిసినట్లుగా పేర్కొన్నారు. అనంతరం వారు తెలుపుతూ ధన్నూర్ గ్రామాభివృద్ధి కోసం ఇంచార్జి మంత్రి సహకారంతో ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తామని తెలిపినట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా ధన్నూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. గ్రామానికి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాకుండా ప్రతీ పేదవానికి ఇండ్లు ఇచ్చే బాధ్యత తమదేనని అన్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, కారం సుజాత, వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం - ఉల్లంఘనకు కఠిన శిక్షలు

గద్వాల డిసెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ జె.సంధ్య కిరణ్ మై, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం–1994 (పి సి పి ఎన్ డి టి యాక్ట్)అమలుపై జిల్లా సలహా కమిటీ సభ్యులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,జిల్లాలో మొత్తం 22 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని,వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. స్కానింగ్ సెంటర్లను నిర్వహిస్తున్న అర్హత గల వైద్యులు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫారం–ఎఫ్ (గర్భిణీ స్త్రీలకు చేసిన స్కానింగ్ వివరాలు) ను పి సి పి ఎన్ డి టి పోర్టల్ లో ఆన్ లైన్ లో నమోదు చేసి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతినెలా సమర్పించాలని ఆదేశించారు.గర్భస్థ




శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని,పుట్టబోయే శిశువు ఆడ లేదా మగ అని తెలిపిన సందర్భంలో,లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన వారు,ప్రోత్సహించిన వారు మరియు చేయించుకున్న వారిపై పై సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50,000/– జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు.ప్రతి రెండు నెలలకు ఒకసారి జిల్లా సలహా కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై ప్రజలకు ఫీల్డ్ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులను కోరారు. అదేవిధంగా కిశోర బాలికలకు సమతుల ఆహారం,వ్యక్తిగత పరిశుభ్రత,రక్తహీనత నివారణ,చేతుల పరిశుభ్రత అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నుండి డాక్టర్ దమయంతి(ప్రొఫెసర్ & హెడ్–గైనకాలజీ విభాగం),డాక్టర్ శిరీష(ప్రొఫెసర్ & హెడ్ –పీడియాట్రిక్స్ విభాగం),డాక్టర్ ప్రసూన రాణి (మాతా–శిశు సంరక్షణ అధికారి),కె.మధుసూదన్ రెడ్డి(ఇన్ చార్జ్ డిప్యూటీ డెమో), బి.నర్సింలు(డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్),జి.నాగరాజు,జి.నరసయ్య(సి ఈ ఏ సెక్షన్),సఖి సెంటర్ నిర్వాహకులు జి.అరుణ (సి ఏ),ఎం.స్వాతి,అలాగే ఎన్జీవో నిర్వాహకులు పరశురాముడు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో నూతన సర్పంచులు చేరికలు

### -కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 19: కాంగ్రెస్ పార్టీలో నూతన సర్పంచులు చేరికలు శుక్రవారం రోజున అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామం నూతన సర్పంచ్ అభ్యర్థి ఇండిపెండెంట్ గా గెలిచిన కల్పన శంకర్ నాయుడు మాజీ



ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శాంతినగర్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన అభ్యర్థి అనసూయమ్మ రాజేష్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఎర్రవల్లి మండలం బట్లదిన్నె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ బలపరిచిన అభ్యర్థి దేవమ్మ సర్పంచ్ గా గెలవడం జరిగింది ఈ సందర్భంగా సంపత్ కుమార్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది. ఉండవెల్లి మండలం మారమునగాల 1 స్వసంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన రాంబాబు ఉప సర్పంచ్ టి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైరమ్న్ పచ్చర్ల కుమార్,మాజీ సర్పంచ్ సాతర్ల జై చంద్రారెడ్డి, ఇతర గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచులకు ఘనంగా సన్మానం

### -- జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు

దామరగిద్ద డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన 13 మంది ముదిరాజ్ వర్గానికి చెందిన సర్పంచులను జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార



్యక్రమం ఉత్సాహంగా హర్షాతిరేకాలతో సాగింది. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే సర్పంచులకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన సర్పంచలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం సేవలందించాలని కోరారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో తిలేరు గ్రామం పటేల్ శీనం మోనాపురం గ్రామ సర్పంచ్ రవి దామరగిద్ద సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈద్దప్పతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు మండల నాయకులు సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెన్నుపోటు రాజకీయాల వల్లే కాంగ్రెస్ పార్టీ కి నష్టం..!

**- ఏ.ఐ.సి.సి, పీసీసీ, క్రమశిక్షణ సంఘం ఫిర్యాదు చేస్తా..**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిలిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలో 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై ప్రజలు తమ సంతృప్తిని ఓటురూపకంగా తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 51 శాతం బీసీలను బరిలో దించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15 – 20



స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణంగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని ఆరోపించారు. ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ హైకామాండ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గా నాపై, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పై కోపం ఉంటే ప్రత్యేక్షంగా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా, జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసేవాళ్ల తీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు, ప్రజలు గమనిస్తున్నారని, సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల పునాదులపై ఉన్న కాంగ్రెస్ కూలడం ఖాయం..!

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం**

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నిశ్శబ్ద విప్లవం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపడం ప్రత్యర్థులకు తట్టుకోలేనిదిగా మారిందనీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని మాజీ



మంత్రి నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆచరణ సాధ్యం కాని 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమై ప్రజల తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోందని గట్టు యాదవ్ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నిశ్శబ్ద విప్లవం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపడం ప్రత్యర్థులకు తట్టుకోలేనిదిగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఎమ్మెల్యేలు అసహనంతో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో 59 మంది బీఆర్ఎస్ సర్పంచులను గెలిపించిన ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రచార ఆర్భాటాల కోసం ప్రజాధనాన్ని సుమారు రూ.3000 కోట్లు దుబారా చేశారని ఆరోపించారు. అందాల పోటీలు, తెలంగాణ సమ్మిట్, ఢిల్లీ పర్యటనలు, ప్రజాపాలన ప్రచారం, ఫుట్‌బాల్ స్టేడియం వంటి కార్యక్రమాల కోసం ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ సంక్షేమ పథకాలను నిలిపివేశారని తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ హయాంలో 135 గ్రామ పంచాయతీల్లో 122 పంచాయతీలను బీఆర్ఎస్ గెలిపించి ప్రజల హృదయాల్లో నిలిచిందని, రేవంత్ రెడ్డి పాలన వైఫల్యం కారణంగానే ఇప్పుడు కాంగ్రెస్ 50 శాతం పంచాయతీలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ప్రజలు కేసీఆర్ సుస్థిర పాలనను, నిరంజన్ రెడ్డి ప్రజాపాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ కృషాD నాయక్ మాట్లాడుతూ, క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే అబ్బ సొత్తు కాదని, బీఆర్ఎస్ సర్పంచులు ఆ గేటు కూడా తొక్కరని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభంజనంలో ఎమ్మెల్యే కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే ఎన్ని అరాచకాలు, ప్రలోభాలు, దౌర్జన్యాలకు పాల్పడినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడి 59 మంది సర్పంచులను గెలిపించారని విమర్శించారు. నిరంజన్ రెడ్డి నిర్మించిన క్యాంపు కార్యాలయంలో ఉంటూ బీఆర్ఎస్ సర్పంచులను గేటు తొక్కనీయమని మాట్లాడటం అవివేకమని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు గేటు బయటకు పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఘనపురం మండలంలో సమావేశాలకు రావాలంటే తులం బంగారం, మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000, నిరుద్యోగులకు రూ.2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా అమలు చేసిన తర్వాతే రావాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల పాలనలో ఎమ్మెల్యే ఏమీ సాధించలేదని, ఇంకా మూడేళ్లలో కూడా ఏమీ చేయలేరని ప్రజలు గుర్తించారని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రీస్వామి, నాయకులు రాళ్ల కృషDయ్య, ఎద్దుల సాయి కుమార్, స్టార్ రహీమ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, రామకృషD తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ఈ నెల 21న,జాతీయ లోక్ అదాలత్

గద్వాల డిసెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మొదటి అదనపు జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.రవికుమార్ అన్నారు.శుక్రవారం గద్వాల న్యాయస్థానంలోనీ తమ ఛాంబర్ లో అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి టి.లక్ష్మితో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ ,లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు.గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో ఈనెల 21న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాజీ ప ద్ద తిలో కాంపౌండ్బుల్ క్రిమిన ల్ కేసులు,అన్ని ర కాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాల త్ లో ప రిష్క రించుకునే అవ కాశం ఉంటుంద ని చెప్పారు.లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ కుదిరితే కోర్టు ఫీజులు తిరిగి చెల్లించబడతాయని పేర్కొన్నారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా




కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితం సంబంధిత కేసులు,బ్యాంకు రికవరీ,చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు,ఇతర కేసులపై సంబంధించిన ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.వివిధ కారణాలతో గాయపడి లోక్ అదాలత్ కు రాలేని కక్షిదారులు కూడా ఆన్లైన్లో కనిపించి మాట్లాడినా రాజీ కుదురుచడం జరుగుతుందన్నారు.జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు.రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని వారు కోరారు.

## మైనారిటీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్ నగర్ డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్ షిప్ సర్వీస్ –2025 కింద మైనారిటీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్, పార్సీ మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు అర్హులుగా ఉంటారని పేర్కొన్నారు. 2025 జూలై 1 నుంచి 2025 డిసెంబర్ 31 మధ్య కాలంలో విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 19 జనవరి 2026 సాయంత్రం 5 గంటల వరకు కాగా, హార్డ్ కాపీలను సంబంధిత కళాశాలల్లో 20 జనవరి 2026 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దరఖాస్తులు wwwa telanganaepassa cgga gov a in వెబ్ సైట్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు.

ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులకు గరిష్టంగా రూ.20 లక్షల వరకు స్కాలర్ షిప్ అందించనున్నట్లు, అలాగే జీవన వ్యయాల కోసం నెలకు రూ.60,000 వరకు భత్యం మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం, రూమ్ నెం.205, రెండవ అంతస్తు, ×ణూజ భవనం, మహబూబ్ నగర్ ను సంప్రదించవచ్చని, లేదా 7993357089, 9440970730 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తెలిపారు.

## విపత్తుల వేళ సమన్వయంతో స్పందించాలి

**- మాక్ ఎక్సర్ సైజ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలి**

**- వరదలు, పరిశ్రమల ప్రమాదాలపై ఈనెల 22న మాక్ ఎక్సర్ సైజ్**

**- జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర స్థాయి సమీక్ష**

మహబూబ్ నగర్ డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్.డీ.ఎం.ఎ), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈ నెల 22న నిర్వహించనున్న మాక్ ఎక్సర్ సైజ్ కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డీఎంఏ డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, రహదారి ప్రమాదాలు వంటి






విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. వరదల సమయంలో ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రిలీఫ్ క్యాంపుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారులు, పోలీస్, వైద్య, పౌరసరఫరాలు తదితర శాఖల మధ్య సమన్వయం పెంచేందుకు ప్రతి ఏడాది మాక్ ఎక్సర్ సైజ్ లు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ సూచనలు, గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని వరదలు, పరిశ్రమల భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన విధానంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నదీ పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నాయకత్వానికి గౌరవం - ఫతేపూర్ సర్పంచ్, వార్డు మెంబర్ కు సన్మానం

**- బీఆర్ ఎస్ బలమే ప్రజల విశ్వాసానికి నిదర్శనం: శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్ నగర్ డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ రూరల్ మండలం బీఆర్ ఎస్ పార్టీ తరఫున ఎన్నికై గెలుపొందిన ఫతేపూర్ గ్రామ సర్పంచ్ అశోక్ యాదవ్, లాల్య నాయక్ తాండకు చెందిన వార్డు మెంబర్ రాజు నాయక్ లను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు ప్రజల





ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల్లో బీఆర్ ఎస్ పార్టీపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి ఈ విజయాలం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్ లు, వార్డు మెంబర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, పట్టణ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శివ రాజు, మాజీ సర్పంచ్ యాదయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా క్యాతన్ పల్లిలో ఘనంగా వీరభద్రేశ్వర స్వామి రుద్రాభిషేకం

### - దామరగిద్ద కాంట్రాక్టర్ కోడ్లి శరణప్పఈశ్వరమ్మ

దామరగిద్ద డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి): దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో అమావాస్య సందర్భంగా గ్రామ ఆరాధ్యదైవమైన శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం చేసి, అనంతరం విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు జరిపారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో





భక్తులకు అన్నదానం నిర్వహించడంతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రతి సంవత్సరం అమావాస్య సందర్భంగా అన్నదాతగా నిలుస్తున్న దామరగిద్ద కాంట్రాక్టర్ కొడ్లి శరణప్ప ఈశ్వరమ్మ దంపతులు ఈ సంవత్సరం కూడా అన్నదానం ఏర్పాటు చేసి భక్తుల మనసులను దోచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారులు జంగం శరణయ్య జంగం శివకుమార్ శివతేజ తదితరులు వేదోక్త మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడంలో గ్రామ పెద్దలు యువకులు భక్తులు సహకరించారు. అమావాస్య సందర్భంగా జరిగిన ఈ పూజా కార్యక్రమం గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది.

## పొనుగోటి బుచ్చమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాయపర్తి సర్పంచి గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి డిసెంబర్ 19 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో పొనుగోటి దేవేందర్ రావు మాతృమూర్తి అయిన పొనుగోటి బుచ్చమ్మ శుక్రవారం అనారోగ్యం కారణంగా చెందినారు విషయం తెలుసుకున్న రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంల రాయపర్తి పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ జేతురం తండా గ్రామ సర్పంచ్ స్వప్న విజయ్ నాయక్ మైనారిటీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ మహమూద్ సీనియర్ నాయకులు గారే ఉప్పల స్వామి, చేగుండ ప్రశాంత్, మొహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ గౌస్ ఖాన్, కోలా పవన్ గౌడ్, గారే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రూ.15 వేల నష్టపరిహారం

- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం
- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపిన జవహర్ కాలనీ వాసులు




**హనుమకొండ డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో కుటుంబానికి రూ.15 వేల నష్టపరిహారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గారికి 56వ డివిజన్ జవహర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జవహర్ కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు స్థానికులు పాలాభిషేకం నిర్వహించారు. వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న తమను ప్రభుత్వం వెంటనే గుర్తించి సహాయం అందించడం పట్ల కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. కష్టకాలంలో ప్రజల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వరద బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనం లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కాలనీ వాసులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొని ప్రభుత్వానికి తమ కృతజ్ఞతను తెలియజేశారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానాన్ని 'ఛాంపియన్' చిత్రం హీరో రోషన్ దర్శించారు



**హనుమకొండ డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరంలోని చారిత్రక ప్రాధా న్యత కలిగిన శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానాన్ని 'ఛాంపియన్' చిత్రం హీరో రోషన్ భక్తిశ్రద్ధలతో దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ సంప్రదా యాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు.

అమ్మవారి దర్శనం అనం తరం ఆలయ అర్చకులు హీరో రోషన్‌కు తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి శేష వస్త్రాన్ని సమర్పించారు. రోషన్ అమ్మవారి దివ్య ఆశీస్సులతో తన సినిమా మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, అలాగే దేవాలయ పర్యవేక్షకులు కాంతి కుమార్తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హీరో రోషన్‌ను దేవస్థానం తరఫున ఘనంగా సన్మానించి, భద్రకాళి అమ్మవారి మహిమను వివరించారు.

హీరో రోషన్ దర్శనంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ముగిసింది.

## వర్ధన్నపేటలోనే 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలి

– ఆస్పత్రి సాధన సమితి భారీ ర్యాలీ



**వర్ధన్నపేట డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట పట్టణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం,పట్టణ కేంద్రంలోనే 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలంటూ వర్ధన్నపేట ఆస్పత్రి సాధన సమితి సభ్యులు శుక్రవారం గళమెత్తారు. పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం, సభ్యులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జై వర్ధన్నపేట అంటూ మిన్నంటిన నినాదాలతో పట్టణం మారుమోగింది. సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ,పట్టణ ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా 100 పడకల ఆసుపత్రిని పట్టణంలోనే నిర్మించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఆసుపత్రిని వేరే ప్రాంతానికి తరలించే ఆలోచనను విరమించుకోవాలని, స్థానిక ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకోనీ ,స్థానిక ఎమ్మెల్యే వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆసుపత్రి నిర్మించాలని భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కట్ర్యాల గ్రామం నుంచి 100 పడకల
# ఆసుపత్రిని తరలిస్తే ఊరుకునేదే లేదు

భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



**వర్ధన్నపేట డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామం ఉప్పరపల్లి క్రాస్ వద్ద నిర్మించ తలపెట్టిన వంద పడకల ఆసుపత్రిని వర్ధన్నపేట మండల కేంద్రానికి తరలిస్తే ఊరుకునేది లేదని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని హెచ్చరించారు. మూడు మండలాల ప్రజలకు అందుబాటులో విధంగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని నియోజకవర్గ కేంద్రం వర్ధన్నపేటకు తరలించడం ద్వారా మూడు మండలాలకు చెందిన గ్రామాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని దానిని గుర్తుంచుకొని ఎక్కడైతే వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. అక్కడే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తగిలిందని ఇప్పటికైనా ఆ పార్టీ బుద్ధి తెచ్చుకొని నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య విద్య అందించడం కోసం ప్రజలకు అనువైన సౌకర్యాలను కల్పించడం కోసం పని చేస్తే బాగా ఉంటుందని మహేందర్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం లోని గ్రామాలకు ఎటువంటి అభివృద్ధి చేపట్టని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే గారు ఖాళీ శంకుస్థాపనలతో కాలయాపన చేస్తూ కాంగ్రెస్ నేతల జేబులు నింపుకోవడం కోసం కొన్ని మాఫియాలను పెంచుకుంటూ పోతూ వారి స్వలాభం కోసం వారి కుటుంబ స్వలాభం కోసం పనిచేస్తూ ఉన్నారని అది గమనించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరియు ఎమ్మెల్యేకి గట్టిగా బుద్ధి చెప్పారనేది వర్ధన్నపేట నియోజకవర్గంలో నిరూపణ జరిగిందని అని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని మేజర్ గ్రామపంచాయతీలు అయిన పంతిని .కట్ర్యాల. గ్రామాల్లో భారతీయ జెండా పార్టీ జెండా ఎగరవేసిందని అలాగే కక్కిరాలపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఉపసర్పంచ్ చేజిక్కించుకోవడం జరిగిందని ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చేయడం కదారి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇవ్వడం జరిగిందని దీన్ని ఆలోచించి ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బుద్ధి తెచ్చుకోవాలని గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప్పరపల్లి గ్రామం లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఉనికి లేకుండా ప్రతిపక్షాలు పనిచేశాయని ఈ విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల ప్రజలు అధికార పార్టీకి గట్టి బుద్ధి చెప్పారని కావున ప్రజలకు అవసరమైన పనులను అతి త్వరలో చేపట్టి వారికి అవసరమైన అన్ని విధాల విద్య వైద్య నీటి సౌకర్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి రావలసిన దేవాదుల నీరు ఇప్పటికీ తేకపోవడం ఎంత విడ్డూరంగా ఉంది అంటే ఇచ్చిన హామీలను మరిచిపోయి నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని ప్రజలకు న్యాయం చేయకపోతే నిత్యం ప్రభుత్వం ప్రజల వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని ప్రజల సహకారంతో ఉప్పరపల్లి క్రాస్ వద్ద నిర్మించ తలపెట్టిన 100 పడకల ఆసుపత్రిని తరలిస్తే పెద్ద ఉద్యమాన్నిగా నిర్మించి గట్టిగా బుద్ధి చెప్తామని వచ్చే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చేస్తామని మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేని హెచ్చరించారు.

## ఇదిగో మీరు ఇచ్చిన సమాచారాన్ని వార్తా రూపంలో సవ్యంగా రూపొందించాను?

– తాటికాయల సత్తెమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నాయకులు



**వర్ధన్నపేట, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** వర్ధన్నపేట మండలం కట్రీయాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటికాయల కుమారస్వామి మాతృమూర్తి తాటికాయల సత్తెమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహాన్ని నాయకులు సందర్శించి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి. అక్బర్‌లు కుమారస్వామి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుమారస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు ఎలికట్టే చిన్న రాజు, కాంగ్రెస్ యువ నాయకులు కొండ్రతి సంతోష్, ఇరుకు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతికి ఘన సన్మానం



**రాయపర్తి డిసెంబర్ 19 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం సర్పంచ్ నివాసంలో గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి నీ రిటైర్డ్ ఎంపీడీవో మూర్తి రెడ్డి,ఎస్ వి ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంపీడీవో మూర్తి రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచిగా ఎన్నుకున్న ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తూ నిత్యం త్రాగునీరు వీధి దీపాలు పరిసరాల పరిశుభ్రతను, విద్య, వైద్యం, పాటించినట్లయితే గ్రామంలో సమస్యలను పరిష్కారానికి మార్గదర్శకునివి అవుతావని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్, ఎండి గౌస్ ఖాన్, చేగొండ ప్రశాంత్, కోల పవన్ గౌడ్, కోతి వీరన్న, సదరపు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ప్రజల కల సాకారం

– పట్టణంలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గ్రీన్ సిగ్నల్



**వర్ధన్నపేట డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, స్థానిక ప్రజల చిరకాల కోరిక మేరకు 100 పడకల ఆసుపత్రిని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనే నిర్మించేందుకు స్థానిక శాసనసభ్యులు కెఆర్ నాగరాజు సానుకూల నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా ఆసుపత్రి స్థలం విషయంలో ఉన్న సందిగ్ధతకు తెరదించుతూ, ప్రజల సౌకర్యార్థం పట్టణంలోనే దీనిని నిర్మించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం పట్ల పట్టణ ప్రజలు, నాయకులు మరియు సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మా ప్రభుత్వ ప్రాధాన్యత. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వర్ధన్నపేట పట్టణంలోనే అత్యాధునిక వసతులతో కూడిన 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తాం. ప్రజల అభీష్టానికి అనుగుణంగా, అందరికీ అందుబాటులో ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలియచెప్పారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్ - బీఆర్ఎస్ గూటికి మల్లాడి వీరారెడ్డి



**చెన్నారావుపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** నమ్మిన పార్టీలో గుర్తింపు లభించడం లేదన్న అసంతృప్తితో చెన్నారావు పేట మండలానికి చెందిన కీలక నేత కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. అమీనాబాద్‌కు చెందిన సొసైటీ డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, తన పాత గూడైన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించినా, తన పనితనాన్ని కాంగ్రెస్ నాయకత్వం గుర్తించడం లేదని వీరారెడ్డి ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో వీరారెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు గులాబీ కండువా కప్పి సుదర్శన్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఇది తన సొంత గూడని, ఇక్కడే తనకు సరైన గౌరవం దక్కుతుందని వీరారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల ఎన్నికల కన్వీనర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ మండల నాయకులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి 5,116,00 విరాళం అందజేసిన బుర్ర రమేష్ గౌడ్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 19 :** భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ సునీత గార్ల కుమార్తె బుర్ర లాస్య గౌడ్ అమెరికాలో జరిగిన మారథాన్ రన్‌లో పాల్గొన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం రోజున మంజూరు నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు కలియుగ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని పూజలు నిర్వహించి, ఆలయంలో జరగనున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమ నిర్వహణ కొరకు విరాళంగా రూ.5116/-లను మన ఆలయ ధర్మకర్త గంద్ర జ్యోతి కి అందజేయడం జరిగింది.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రచార రథానికి స్వాగతం పలికిన కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 19 :** ధర్మ ప్రచారంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా మొట్టమొదటిసారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ధర్మ ప్రచార రథానికి ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు కొబ్బరికాయ కొట్టి ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో నిర్వహించే శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి రథం మొట్ట మొదటి సారి భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషమైన విషయం అని ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, కార్యాలయ ఏ.వో మురళీధర్ రావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిఆర్ఎస్ సర్పంచ్‌కు సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే



**చెన్నారావుపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలంలోని గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులను, ఉప సర్పంచ్ లను సన్మానించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మార్పు మోసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేది ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మోసపు మాటలను ప్రజలు నమ్మాలేదు.రెండు సంవత్సరాలుగా గ్రామాలను,తండాలను,పల్లెలను గాలికి వదిలేసినారు,అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెపుతారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక చోట్లా దాడులు చేసి,గొడవలు సృష్టించి, అధికారులను,పోలీస్ లను బెదిరించి ఫలితాలను తారుమారు చేశారు.చెన్నారావుపేట మండల కేంద్రం తోపాటు మేజర్ గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీనీ ఆదరించి విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు గెలుపొందిన సర్పంచ్ లకు నాయొక్క శుభాకాంక్షలు,ఓడిపోయిన అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుంది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఎన్నికల కన్వీనర్, పిఎసిఎస్ ఛైర్మెన్,గెలుపొందిన వార్డు సభ్యులు,ఉప సర్పంచ్లు, సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సొంత నిధులతో యూనిఫాంలు అందజేత..

ప్రధాన ఉపాధ్యాయుల వెంకటేశ్వర్ రెడ్డి



**లింగాల గణపురం, డిసెంబర్, 19 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుందారం ఎస్సీ కాలనీలోనే ప్రాథమిక ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటే శ్వర రెడ్డి తమ సొంత నిధులతో 18 వేల రూపాయలు వెచ్చించి సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులకు యూని ఫాంలో అందజేశారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి విష్ణుమూర్తి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానో పాధ్యా యులు రవిశంకర్, కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ విద్యార్థుల తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డిని ప్రశంసించారు ఈ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు తమ సొంత నిధులతో యూని ఫాంలో స్కూల్ బ్యాగులు సమకూర్చడమే కాకుండా తమ సొంత పిల్లల చూసుకునే ప్రధానోపాధ్యా యులు మా గ్రామానికి అందులో మా పాఠశాలకు విచ్చేయడం ఆనందంగా ఉందని వారి సేవలు ఎల్లవేళలా వారి ఆశీర్వాదాలు పిల్లలపై ఉండాలని కోరుకుంటున్నామని కృతజ్ఞతలు తెలిపారు.

## రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల వడ్లవాడ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప పడిపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ చైర్మన్ ముత్తినేని రామమూర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు మాలాధారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణులు, ఆలయ పూజారి వెలిదే ప్రదీప్ శర్మ, సుబ్రమణ్యం గురుస్వామి ల ఆధ్వర్యంలో 18 మెట్లపై కొలువైన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని విశేష పూజలతో భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. స్వామి శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. అంటూ మాలదారులు, భక్తుల అయ్యప్ప శరణు ఘోషతో ఆలయం ప్రాంగణం దద్దరిల్లింది. గాయకుడు కరుణాకర్ ఆలపించిన అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో భక్తులు తన్మయత్వం చెందారు. పూజ అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దామరకొండ కరుణాకర్, కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, కోన్ రెడ్డి నవీన్ రెడ్డి, పాల రంజిత్, మునుకుంట్ల శ్యామ్, కొక్కొండ భాస్కర్, అంకాల శ్రీనివాస్, నల్లతీగల వెంకన్న, మిట్టపల్లి కపిల్, దేవులపల్లి మధు, వడ్లకొండ మల్లికార్జున్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, మునుకుంట్ల వెంకటేశ్, బజ్జూరి సుధాకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కష్టాల మధ్య నుంచి ప్రభుత్వ ఉద్యోగానికి.. గ్రామీణ యువకుడి గ్రూప్ -3 విజయం

### బిడ్డ విజయంతో తల్లిదండ్రుల కన్నీళ్ళ ఆనందం.. హర్షం వ్యక్తం చేసిన గ్రామం

**తుంగతుర్తి, డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి):**



ఆర్థిక ఇబ్బందులు, సౌకర్యాల లేని మధ్య చదువులు కొనసాగించిన గ్రామీణ యువకుడు గ్రూప్ – 3 ఉద్యోగం సాధించాడు. అతని విజయం పేద విద్యార్థులకు ఆశా కిరణంగా మారింది. మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన ఆకారపు ఎల్లయ్య – పూలమ్మ దంపతుల కుమారుడు ప్రదీప్ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ – 3 లో రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం కన్నీళ్లు తెప్పించింది. గ్రామస్తులు మిఠాయిలు పంచుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే విజయం తప్పదని వారు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డ సాధించిన విజయం గ్రామానికి మా కుటుంబానికి గర్వకారణం అని అన్నారు.

## పాత పద్ధతిలోనే యూరియా విక్రయించాలి

**కోదాడ టౌన్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అసమర్థపు విధానాల వల్ల



ముఖ్యంగా రైతాంగం పరిస్థితిఅగమ్యగోచరంగా మారిందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు శుక్రవారం విమర్శించారు. యాసంగి సాగు నిమిత్తం రైతులు నెల క్రితమే నార్లు పోసి, ప్రస్తుతం నాట్లు వేసే పనుల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ఈ తరుణంలో వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని రైతాంగాన్ని ఆదేశించడం భావ్యం కాదని చెప్పారు. రైతాంగంలో నూటికి తొంభై మంది దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉండవని తెలిపారు. అదీగాక గ్రామాల్లో సిగ్నల్స్ ఉండవని, ఉన్నా ఒక్కసారి చెబితే అర్థం చేసికొని యాప్ నుపయోగించి యూరియా బుక్ చేసుకోవడం రైతులకి అసాధ్యమని చెప్పారు. భూమి పాసుబుక్ ఉన్న యజమానులే వ్యవసాయం చేయరని, సాదాబైనామా, భూతగాదాలు, కౌలు మూలంగా పాసుబుక్ లు లేకుండా వ్యవసాయం చేసే వారూ ఉంటారని, అలాంటి రైతులు యాప్ ద్వారా యూరియా ఎలా బుక్ చేస్తారని ప్రశ్నించారు. రేయనక, పగలనక, ఎండనక, వాననక కష్టపడే రైతులని యాప్ ల పేరిట ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి ఎంతమాత్రం సమంజసం కాదని చెప్పారు. కనుక ఈ వేసవి సీజన్ పూర్తి అయ్యేంత వరకు పాత పద్ధతిలోనే రైతాంగానికి యూరియా విక్రయించాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచిని సన్మానించిన రేగట్టె మల్లికార్జున్ రెడ్డి

**నార్కట్ పల్లి, డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి ):**
మండల కేంద్రంలోని శేరు బావి గూడెం గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బత్తుల అనంతరెడ్డి, మరియు ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డిని,



(మాజీ ) నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి సన్మానించి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు మరియు వార్డ్ మెంబర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తిరెడ్డి, కరుణాకర్ రెడ్డి శంకర్ రెడ్డి, బోల్లెద్దు సైదులు పాల్గొన్నారు.

## మెరిసిపోతున్న గ్రామపంచాయతీ భవనాలు

**ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**
గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర యించి గ్రామ పంచాయతీలకు కొత్త పాలకవర్గం వస్తున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ భవనానికి నూతన సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి రంగులు వేసి గ్రామపంచాయతీ మెరిసిపోయేలా చేశారు. నూతన పాలకవర్గం ఈనెల 22న ప్రమాణ స్వీకారం ఉండడంతో రెండు సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ లేకపోవడంతో గ్రామపంచాయతీ భవనం దుమ్ము ధూళితో ఉండడం చూసి కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి మెరిసిపోయేలా తయారైంది



# అభివృద్ధికి తొలి అడుగు..

### అన్నారం గ్రామంలో రోడ్డు విస్తరణకు చెట్ల తొలగింపు
### మాట నిలబెట్టుకున్న నూతన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి
### సొంత నిధులతో రోడ్డు వెంబడి చెట్ల తొలగింపు

**తుంగతుర్తి, డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి):**
ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో గ్రామ అభివృద్ధిపై ఇచ్చిన హామీలను అమలు చేస్తూ నూతన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి తొలి అడుగులు వేశారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా గెలిచిన కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ శుక్రవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అన్నారం రాసు రోడ్డు నుండి గ్రామం వరకు ప్రధాన రోడ్డును విస్తరించేందుకు రోడ్డు వెంట సుమారు మూడు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను తొలగించే పనులు తన సొంత నిధులు వెచ్చించి వార్డు సభ్యులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో గ్రామ రోడ్డు వెంట ఉన్న చెట్లను తొలగించి విస్తరణ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు వాహన రాకపోకల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్డు అందిస్తామని హామీ ఇచ్చారు.





సాధ్యమైనంతవరకు గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని అన్నారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.... సర్పంచ్ గా గెలవగానే పనులు ప్రారంభించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మాటలకు పరిమితం కాకుండా పనుల్లో చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమన్నారు. నూతన సర్పంచ్ నాయకత్వంలో అన్నారం గ్రామం అభివృద్ధి బాట పట్టనుందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరిత,వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు , సుకన్య ,జానకమ్మ, శ్యామ్ ,ఉమా, ప్రవీణ్,



లావణ్య, సోమయ్య, చిరంజీవి గ్రామ ముఖ్యులు మాజీ వైస్ ఎంపీపీ దొంగర్ శ్రీనివాస్, మట్టపెల్లి వెంకట్, తన్నీరు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్ పోతరాజు, రాములు, నరేష్ ,సతీష్, మహేష్, కృష్D ,రాయుడు ,వీరయ్య , శ్రీకాంత్, గణేష్, రాజు ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి ఎఫ్ సిబ్బందికి సిపిఆర్‌పై ప్రత్యేక శిక్షణ

**నాగార్జునసాగర్, డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**
నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్ కౌన్సిలర్ మంచా నాయక్ హెచ్ఐవి మరియు



కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరిక ృషD ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి సిపిఆర్,ప్రథమ చికిత్సలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రష్మీ సిపిఆర్ అనే విధానాన్ని ఎప్పుడు చేయాలి,ఎలా చేయాలి,ఏ పరిస్థితిలో చేయకూడదు మొదలగు వివరాలను ఎస్ పి ఎఫ్ సిబ్బందికి ప్రాక్టికల్గా వివరించారు దీంతోపాటు పాముకాటు,తేలుకాటు గురైనప్పుడు అత్యవసర పరిస్థితిలలో ఎలా స్పందించాలనే వివరాలను తెలియజేశారు. డాక్టర్ నాగేంద్రబాబు అవసరమైనప్పుడు ప్రథమ చికిత్సను ఎలా అందించాలనే విషయాలను తెలియజేశారు.



ఎయిడ్స్ ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ ఐ లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడులు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తమ సిబ్బందికి సి పి ఆర్,ఫస్ట్ ఎయిడ్ ల పై నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు,సిపిఆర్ లాంటి అత్యవసర చికిత్స విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటే అవసరమైనప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయ సూపర్డెంట్ దుర్గాప్రసాద్,ల్యాబ్ టెక్నీషియన్సు అంజయ్య,వీర బాబు,రాజు,ఎస్ పి ఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఏ ఎస్ ఐ లు మహమూద్,కె ఆర్ రెడ్డి,అంబూ చౌహన్, శ్రీనివాసరావు లా తో పాటు సాగర్ జెన్కో, సాగర్ డ్యాం భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడమే బిజెపి లక్ష్యం

**ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**
కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు అధికారంలోకి వచ్చినప్పటినుండి ఉపాధి హామీ చట్టాన్ని నీరుగా అర్చడం కోసం అనేక కుతంత్రాలను పన్నుతుందని 2005లో కమ్యూనిస్టు పార్టీల పోరాటాల ఫలితంగా పేదలకు



పనైనా ఇవ్వండి కూడు అయినా పెట్టండి అనే నిదానంతో దేశవ్యాప్తగా జరిగిన ఆందోళనల ప్రతిఫలంగా మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పౌలు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో 2025 మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం సవరణను వ్యతిరేకిస్తూ చట్ట సవరణకు కాపీలను దగ్ధం చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్, చంద్రశేఖర్ ,వడ్డేమాన్ బాలరాజ్, సుద గాని సత్య రాజయ్య, తాళ్లపల్లి గణేష్ ,యాదగిరి, నరేష్ ప్రసాద్ ,లక్ష్మీనారాయణ, కారే రాజు, సిద్ధులు, ఖలీల్ , రాజు అంజయ్య, అశోక్ ,ఉప్పలయ్య, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలి

### రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడికి కోదాడలో ఘన సన్మానం

**కోదాడ టౌన్,డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
మున్నూరు కాపు కులస్తులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికై కోదాడకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులు ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు





తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు కులస్తులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా అంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట జగన్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్, నాయకులు పాలేటి రామారావు, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, మాజీ ఎంపీపీ బండ్ల కోటయ్య, సన్నీరు మురళి, పోరా వెంకటేశ్వర్లు, కస్తూరి రాములు, ఆవుల రంగారావు, పసుపులేటి నరసింహారావు, వి వీరాంజనేయులు, పొట్ట కిరణ్, భూతం రవి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ఇబ్బందులు ఉండకూడదు

### మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**ఆలేరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**
గత సీజన్లో యూరియా ఎదురైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కంపెనీలో పారదర్శకత కోసం యూరియా పంపిణీ అందుబాటులో



ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు యూరియా యాప్ గురించి సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు. యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని రైతులు డీలర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ షాకిర రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శప్రాయుడు అక్కిరాజు వెంకట్రావు

### వెంకట్రావ్ మృతి కోదాడ పబ్లిక్ క్లబ్ కు తీరని లోటు

**కోదాడ టౌన్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
కోదాడ పబ్లిక్ క్లబ్ అభివృద్ధిలో అక్కిరాజు వెంకట్రావు చేసిన సేవలు చిరస్మరణీయమని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. శుక్రవారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన క్లబ్



శాశ్వత సభ్యుడు అక్కిరాజు వెంకట్రావు చిత్రపటానికి సభ్యులు అంతా కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చింతలపాటి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఓరుగంటి రవి, మేకల వెంకటరావు, హరిబాబు చింతలపాటి శ్రీను పోటు రంగారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):**



అమావాస్య తిథి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 6 వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంపటి రవితేజ,యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఎన్నో వేల జన్మలకు గాని మానవ జన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య తిథి రోజున పితృ దేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలోఅమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈసీ సింగిరికొండ రవీందర్,ఐపీసీ పబ్బతి వేణుమాధవ్,డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య,జూలకంటి నాగరాజు,శ్రీభానుపురి సేవా బృందం శ్రీరంగం రాము దాతలు చందా వెంకన్న,తల్లాడ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రైడే గ్రైడే సందరరేగా శుభ్రత
## పరిశుభ్రత పై అవగాహన కల్పించిన అక్బర్ అలీ




**ఇందలవాయి( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్. 19** ఇందల్వాయి మండలంలోని %ఉప్తతీఅఝిఅజుఝిశ్రీశ్రీఎ% సబ్ సెంటర్లో శుక్రవారం ఫ్రైడే గ్రేడ్ నిర్వహించిన సూపర్వైజర్ అక్బర్ హలీ ఆశా కార్యకర్త జ్యోతి శుభ్రత యొక్క ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. వ్యక్తిగత పరిశుద్ధతతో పాటు ఇంటి పరిసరాలు త్రాగునీరు వనరులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత చాలా అవసరమని అక్బర్ అలీ అన్నారు. ఆశ కార్యకర్త ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామస్తులు కు చేతులు శుభ్రంగా కడుక్కోవడం చెత్తను సరైన విధంగా నిర్వహించడం దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు సబ్ సెంటర్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు కూడా చేపట్టారు ఫ్రైడే గ్రేడ్ ఏ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యం పై అవగాహన పెరిగిందన్నారు ఇట్టి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద భానుప్రియ ఆశ వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## రేపటినుండి ఇంటి నుంచే యూరియా బుకింగ్

– మొబైల్ యాప్ ద్వారా యూరియా పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు




**ఇందల్వాయి ( డిసెంబర్)19** ఇందల్వాయి మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులకు తెలంగాణ ప్రభుత్వం అందుబాటులో ఉండి ఈ సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు యూరియా పంపిణీ మరింత సుల్భా తరం చేయడానికి కీలక నిర యం తీసుకుంది. రేపటి నుంచి అనగా డిసెంబర్ 20 తేదీ నుండి రైతులు మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచి యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ కొత్త విధానం ద్వారా రైతులు ఇకపై ఎరువుల దుకాణాల వద్దకు వెళ్లి వేచి ఉండవలసిన అవసరం లేకుండా తమ మొబైల్ ఫోన్లో యాప్ ద్వారానే అవసరమైన యూరియాను ముందుగానే బుకింగ్ చేసుకోవచ్చు. బుకింగ్ పూర్తయిన తర్వాత సంబంధిత డీలర్ లేదా రైతు సేవ కేంద్రంలో యూనియన్ పొందవచ్చు. ఆధార్ సంఖ్య భూమి వివరాలు ఆధార్ బుకింగ్ ప్రక్రియ జరుగుతుందని అధికారులు తెలిపారు దీని వల్ల అక్రమ నిలువలు దళారుల జోక్యాన్ని అరికెట్టడంతో పాటు నిజమైన రైతులకు మాత్రమే యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏవో శ్రీకాంత్ తెలియజేశారు. రవి సాగు కాలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూసేందుకే ఈ నిర యం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని రైతులకు సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని అధికారులు వెల్లడించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఇందల్వాయి సొసైటీ సిబ్బంది. సీఈవో శ్రీకాంత్. రవి. రామచందర్ రైతులు పాల్గొన్నారు

## పిఎంకెఎస్వై జీవనోపాధి రుణాల పరిశీలన



**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 19 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో పిఎంకెఎస్వై జీవనోపాధుల కల్పన కార్యక్రమం కింద డ్వాక్రా మహిళ సంఘాలకు అందించిన ఆర్థిక రుణాల వినియోగాన్ని శుక్రవారం అధికారులు పరిశీలించారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ డీఆర్డీఏ ద్వారా బ్యాంగిల్ స్టోర్, హెయిర్ కటింగ్ షాప్, కిరాణా షాప్, టైలరింగ్, పాడి గేదెల వంటి స్వయం ఉపాధి యూనిట్లకు కొండాపూర్ గ్రామంలో మొత్తం 41 మందికి రుణ సహాయం అందించినట్లు ఏపీఎం సువర తెలిపారు. రుణాలు పొందిన లబ్ధిదారులు వాటిని సక్రమంగా వినియోగిస్తూ ఉపాధి పొందుతున్న తీరు చూసి డీఆర్డీఏ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. హెయిర్ కటింగ్ షాప్ యజమాని తీగల సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ, పిఎంకెఎస్వై ద్వారా అందించిన రూ.50 వేల రుణ సహాయంతో తన షాప్ను విజయవంతంగా నడుపుకుంటూ కుటుంబానికి ఉపాధి కలుగుతోందని, ఇందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారులు సీసీ శ్రీనివాస్, వివోఏ వర తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఆధునిక జీవనశైలికి
## అనుగుణంగా రైతుల కోసం యాప్

– రైతులందరికీ యూరియా అందుబాటులోకి తెచ్చే యోజనలో మొబైల్ యాప్
– దీని ద్వారా సకాలంలో రైతులకు యూరియా పంపిణీ
– ఈ యాప్ ద్వారా నిజమైన సాగుదారులకే యూరియా సరఫరా
– సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం








**భిక్కనూరు, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలం లోని తిప్పాపూర్ గ్రామ వ్యవసాయ సహకార సంఘాన్ని మరియు పంట పొలాలను, వ్యవసాయ శాఖ ఏడి అపర , మరియు వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక సందర్శించారు. ఏడి అపర మాట్లాడుతూ.. సమీప డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందో లేదో అడిగి తెలుసుకుంది. వ్యవసాయ రైతుల కొరకు ప్రత్యేక మొబైల్ యాప్ ను అందుబాటులోకి వచ్చిందని, ఆధార్ ధ్రువీకరణ తో పాటు, యజమాని వివరాలను నమోదు చేసి యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. అవసరమైన వారు ఈ యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు అని బుకింగ్ పూర్తయిన తర్వాత బుకింగ్ ఐడి వస్తుందని,ఆ ఐడి ని చూపించి యూరియా పొందవచ్చని, ఈ యాప్ ని వినియోగించుకునే సందరరేలో ఏదైనా సందేహాలు ఉంటే ఏఈఓ ని మరియు హెల్ప్ లైన్ ని సహాయం కోరవచ్చని తెలిపింది.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రభుత్వ పథకాలు



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 19 (ప్రజా జ్యోతి)** సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన నిరుపేదల జీవన స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఆహారం, నివాసం, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక అవసరాలను తీర్చే దిశగా ఈ కార్యక్రమాలు నిరుపేదలకు పెద్ద అండగా మారుతున్నాయి. రేషన్ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతుండగా, ఇందిరమ్మ గృహాలు వంటి గృహ నిర్మాణ పథకాలతో సొంత ఇంటి కల నెరవేరుతోంది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, నిరుపేద కుటుంబాలకు స్థిర ఆదాయం లభిస్తోంది. ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ఖరీదైన వైద్యం భారం తగ్గి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, కార్మిక వర్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో భరోసాను పెంచుతున్నాయి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతూ, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంతో ముందుకెళుతుంది. చదువులో వెనుకబడిన పిల్లలకు స్కాలర్షిప్లు, విద్యా సహాయం అందడంతో విద్యకు దారి సుగమమవుతోంది. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో పథకాల అమలులో ఆలస్యం, అవగాహన లోపం, అర్హుల గుర్తింపులో సమస్యలు ఉన్నాయనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ లోపాలను సరిదిద్దుతూ క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణ చేపడితే, నిరుపేదల జీవితాల్లో మరింత మార్పు తీసుకురావచ్చని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.నిరుపేదల సంక్షేమమే నిజమైన అభివృద్ధి అన్న నినాదంతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమాలు, పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపుతూ ఆశాజ్యోతి వెలిగిస్తున్నాయి.

## జాతీయ పోటీలకు తూంపల్లి క్రీడాకారులు




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 19 (ప్రజా జ్యోతి)** జాతీయస్థాయి హాకీ పోటీలకు సిరికొండ మండలం తూంపల్లి క్రీడాకారులు ఎంపికయ్యారని పిడి సడక్ నాగేష్ శుక్రవారం తెలిపారు. క్రీడాకారులు వనపర్తి జిల్లాలో ఈనెల 11 నుంచి 13 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హాకీ పోటీలలో ఎంపికైనట్టు పీడీ సడక్ నాగేష్ తెలిపారు. ఈనెల 23 నుంచి 28 వరకు జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో ఎంపికైన బాదావత్ యోగేష్, పల్లె సిద్ధార్థ లను ఎంఈఓ పి. రాములు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ఏ మనోహర్ ఉపాధ్యాయ బృందం వీడిసి సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

## వైద్య శిబిరం నిర్వహణ



**భిక్కనూరు, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని బిసి వసతి గృహాన్ని మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులను పరీక్షించి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, సీజనల్ వ్యాధు ప్రబలుతున్న సమయంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, శుక్రవారం రోజు విద్యార్థులకు దగ్గు జ్వరము గొంతు నొప్పి జలుబు మరియు చర్మవ్యాధులకు సంబంధించిన చికిత్సలు అందించి అవసరమున్నవారికి మందుల పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం యొక్క విలువను శరీరక శుభ్రతను పాటించడం వల్ల లభించే ప్రయోజనాలను గురించి వివరించారుఅదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం యొక్క విలువను శరీరక శుభ్రతను పాటించడం వల్ల లభించే ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. వసతి గృహం వార్డెన్ సునీత మరియు ఏఎన్ఎం శ్యామల, ఆశ కార్యకర్త సవిత మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### రాజంపేట అభివృద్ధికి
## కృషి చేయాలి: బల్ల ఆంజనేయులు

**రాజంపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో



నూతన ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ,ఎన్నారై బల్ల ఆంజనేయులు,ను శుక్రవారం కామారెడ్డిలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా బల్ల ఆంజనేయులు మాట్లాడుతూ, రాజంపేట గ్రామ అభివృద్ధికి నూతన ఉపసర్పంచ్ నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.

# పథకాల పేర్ల మార్పు

– కార్మికుల పొట్టపై కొట్టేందుకే పథకాల మార్పు
– ఉపాధి హామీ పేరుకు బదులుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అని మార్పు
– పథకాల పేర్లు మార్చాల్సిన అవసరం ఏముంది



**భిక్కనూరు, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ, 125 రోజులు పని దినాలు ఉండవలసిన అదుతే కార్యక్రమాన్ని 60 రోజుల పని దినాలుగా కుదింపు చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీగా పేరు మార్చి బడుగు బలహీన వర్గాల కార్మికుల పొట్టపై కొట్టడమేనని, కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని హెచ్చరించాడు. ఉమ్మడి రాష్ట్రాల్లో 100 రోజుల ఉపాధి హామీ పనిగా మంచి గుర్తింపు పొంది ఆడ,మగ లింగ బేధం లేకుండా సమాన పనిచేసే సమాన వేతనాన్ని అందుకొని, ఎన్నో కుటుంబాల్లో ఉపాధితో పాటు, వేతనాన్ని కల్పించిన గొప్ప కార్యక్రమాన్ని నేడు నేతలు వారి స్వలాభం కోసం పని దినాలను తగ్గించి, పేరు మార్చడం పట్ల కార్మిక సంఘాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. కుల, మతాలకు అతీతంగా ఎన్నో ఏళ్లుగా ప్రజా మన్ననలు పొందిన ఉపాధి హామీ పథకాన్ని నేడు బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం అంటూ ప్రజలను మతాల మత్తులో ముంచి మోసాలకు పాల్పడుతున్నారని ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, రోజువారి కూలీలు పాల్గొన్నారు.


## అడవి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



**రాజంపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** అడవులు మన జీవనానికి ఊపిరి వంటివని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అటవీ శాఖ అధికారులు తెలిపారు. అడవి అగ్నిప్రమాదాల నివారణపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా అడవుల్లో బీడీలు, సిగరెట్లు తాగి మంటలు పడేయడం, ఎండు ఆకులు, చెత్త కాల్చడం, పంట అవశేషాలను అడవుల సమీపంలో దహనం చేయడం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల పెద్ద ఎత్తున అగ్నిప్రమాదాలు జరిగి జింకలు, కుందేళ్లు, పక్షులు తదితర వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతున్నాయని తెలిపారు. అడవి అగ్నిప్రమాదాల వల్ల నేల సారవంతం తగ్గిపోవడం, నీటి వనరులు కలుషితమవడం, గ్రామీణ జీవనోపాధులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు కనిపించిన వెంటనే అటవీ శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, అడవుల సమీపంలో వ్యవసాయం చేసే రైతులు విద్యుత్ తీగలు లేదా ఉచ్చులు పెట్టరాదని సూచించారు. హద్దుగుండు తండా, ఎల్లారెడ్డిపల్లి, గుండారం గ్రామాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గొర్రెల కాపరులు, మహిళలు, యువత పాల్గొని అడవుల రక్షణకు తమ వంతు బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అడవిని కాపాడితే మన భవిష్యత్తు కాపాడబడుతుంది అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ అధికారి సయ్యద్ బాబా, బీట్ అధికారి బాలరాజు, వి. రమేష్,అటవీ సిబ్బంది, నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దామరాంచ సర్పంచ్గా బోయినీ శంకర్ ఘన విజయం

– శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు బసవరాజ్ పటేల్



**బీర్కూర్, బాన్సువాడ ఆర్ సి డిసెంబర్19 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినీ శంకర్ దామరాంచ గ్రామ సర్పంచ్గా ఎన్నికైన సందరరేగా ఆయనను బీర్కూర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు బసవరాజ్ పటేల్ బోయినీ శంకర్కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా బసవరాజ్ పటేల్ మాట్లాడుతూ.. “మంచి మనసున్న బోయినీ శంకర్ ముందు ధనం, మద్యం ఏమాత్రం పని చేయలేదన్నారు. దామరాంచ గ్రామ ప్రజలు ఆయనపై ఉన్న విశ్వాసంతో భారీ మెజార్టీతో గెలిపించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి అంకితభావంతో సేవ చేస్తారు” అని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, డీసీసీ కార్యదర్శి కాంత్ రెడ్డి, బోయినీ హనుమాండ్లు, లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ ప్రభాకర్, అబ్దుల్ అహ్మద్, బ్రహ్మయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారాంతపు సంత - ప్రజలకు తప్పని ఇబ్బందులు




**రాజంపేట డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో నిర్వహిస్తున్న వారాంతపు సంతలు ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారాయి. సరైన స్థలం, మౌలిక వసతులు లేక ప్రధాన రహదారులపైనే సంతలు కొనసాగుతుండటంతో రైతులు, మహిళలు, వినియోగదారులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాజంపేట మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంత ఎస్బీఐ బ్యాంకు నుంచి ప్రభుత్వ పశువుల వైద్య ఆస్పత్రి, గగన ఆన్లైన్ సర్వీస్ సెంటర్ వరకు దాదాపు కిలోమీటర్ మేర రోడ్డుపైనే కొనసాగుతోంది. తైబజార్ టెండర్లు వేసి ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ, సంతల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంతకు రాజంపేట మండలంలోని గ్రామాలే కాకుండా కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి కూడా వ్యాపారస్తులు అదనంగా వచ్చి కొనుగోలు, విక్రయాలు నిర్వహిస్తున్నారు. దీంతో శుక్రవారం సాయంత్రం వేళల్లో జనసాంద్రత మరింత పెరిగి ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంటోంది. కొన్ని సందరాల్లో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు కూడా ముందుకు కదలలేని స్థితి ఏర్పడుతోంది. గుండారం, ఎల్లారెడ్డిపల్లి, కొండాపూర్, ఆర్గొండ, ఆరేపల్లి, తలమడ్ల, పెద్దయ్యపల్లి, శివాయపల్లి, పొందుర్తి, కొటాలపల్లి, లింగయ్యపల్లి తదితర గ్రామాల నుంచి రైతులు తమ ఉత్పత్తులను తీసుకొచ్చి రోడ్లపైనే అమ్మాల్సి వస్తోంది. మహిళా రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి వారాంతపు సంతలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి మార్కెట్ కమిటీ హాల్, షెడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పించాలి అని మహిళలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్లపై సంతల నిర్వహణను వెంటనే నిలిపివేసి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

# రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి మోహన్



తొగుట డిసెంబర్ 19,(ప్రజాజ్యోతి):- యాసంగి పంట సాగు చేయడానికి సిద్ధమవుతున్న రైతులు యూరియా కోసం ఇకనుండి యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ సూచించారు. శుక్రవారం తొగుట మండలంలోని పెద్దమాసాంపల్లి గ్రామ రైతు వేదికలో రైతులకు యూరియా బుకింగ్ అప్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అవగాహనా సదస్సులో పాల్గొన్న వ్యవసాయ అధికారి మోహన్ మాట్లాడుతూ యాసంగి పంట నుండి రైతులు తమ యొక్క స్మార్ట్ ఫోన్ లో యూరియా బుకింగ్ అప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకొని తమకు కావలసిన యూరియా ను వారు వేసిన పంట, విస్తీర్ణం ఆధారంగా బుకింగ్ చేసుకొవాలని, రైతులు యాప్ లో బుకింగ్ చేసుకొన్న 24 గంటల లోపు రైతులు యాప్ లో నమోదు చేసుకున్న డీలర్ షాప్ కి వెళ్లి యూరియా పొందవచ్చని తెలిపారు. ఈ విధానంలో రైతులు వారికి నచ్చిన డీలర్ వద్ద జిల్లా లో ఎక్కడ అయినా కొనుగోలు చేయవచ్చని తెలిపారు .ఈ విధానం లో యూరియా అమ్మకాలు శుక్రవారం నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున్, పాక్స్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు .

# రైతులు యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలి

వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్



రాయపోల్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) : -యూరియా బుకింగ్ యాప్‌పై రైతులు అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు నాయక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు . రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన ఉండాలని రైతులకు గజ్వేల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బాబు నాయక్ అన్నారు. యూరియా కోసం రైతులు ఇంట్లో కూర్చొని ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని యూరియా సంచులను బుక్ చేసుకోవచ్చన్నారు.ప్రతి రైతు ప్రస్తుతం జిల్లాలోని అన్ని షాప్ లలో బుక్ చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. యూరియా బుకింగ్ లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులను గానీ, డీలర్స్ గానీ సంప్రదించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత, రైతులు ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి రాము



మర్కూక్ డిసెంబర్ 19(ప్రజాజ్యోతి ) మర్కుక్ మండలం చేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతు రైతులు యూరియాను ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే బుక్ సుకుని డీలర్ల వద్ద తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ యాప్ ద్వారా జిల్లాలో ఎక్కడైనా యూరియాని బుక్ చేసుకొని తీసుకోవచ్చు అని వివరించారు. అలాగే కౌలు రైతులకు పట్టాదార్ పాస్ బుక్ ఐడి నెంబర్ ద్వారా కౌలు రైతుల కూడా యూరియా బుక్ చేసుకునే సదుపాయం కల్పించడం జరిగిందని రైతులకు వివరించడం జరిగింది. దీనిని ఈనెల 22 నుంచి ప్రారంభించడం జరుగుతుందని రైతులకు తెలియపరచడం జరిగింది అలాగే మండలంలోని ఏవిధంగా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి విష్ణు,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, జాలని బాల నరసయ్య, రేషన్ డీలర్ సంజీవులు, పోయిల మల్లేశం, గంధ మల్ల చంద్రం, రైతులు, పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్తై రైతులకు అవగాహన


వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ కుమార్



దౌల్తాబాద్ ,డిసెంబర్ 19 :( ప్రజా జ్యోతి ) యూరియా బుకింగ్ యాప్తై రైతులకు యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ కుమార్. శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు.యూరియా కోసం రైతులు ఇంట్లో కూర్చొని ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను మీ ఫోన్ లోనీ ప్లే స్టోరీ నుండి డౌన్ లోడ్ చేసుకొని మీ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పట్టాదారు పాస్ బుక్ ఎంటర్ చేసి ,రైతు వేసిన పంటను నమోదు చేసుకుని రైతు పండించిన పంటల మరియు ఎకరాల ప్రకారం యూరియా సంచులను బుక్ చేసుకోవచ్చన్నారు.ప్రతి రైతు ప్రస్తుతం జిల్లాలోని అన్ని షాప్ లలో బుక్ చేసుకొనే అవకాశం ఉందన్నారు.పంటను ఎంట్రీ చేసాక మండలము ఎంచుకున్నాక హా మండల పరిధిలోని షాపుల పేర్లతో సహా ఎన్ని యూరియా బ్యాగులు షాప్ లో అందుబాటులో ఉన్నవో రైతుకు కనిపిస్తుందన్నారు. డిజిటల్ సైన్ కానీ పార్ట్ B లో ఉండి పంటలు పండించే రైతులు కూడా యూరియా కోసం బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో కౌలు రైతులు కూడా యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉందని,యూరియా బుకింగ్ లో ఏమైనా ఇబ్బందులు ఎదురు అయితే వ్యవసాయ విస్తరణ అధికారులను గానీ, డీలర్స్ గానీ సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు

కొత్త సర్పంచ్‌లకు శుభాకాంక్షలు: జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 19 మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు మరియు వార్డు సభ్యులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శుక్ర వారం చేగుంట మండలంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్రజాసేవనే ప్రధాన లక్ష్యంగా తీసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనలో సర్పంచులు మరియు వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయ తను ప్రజల్లో మరింత బలపరుస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతి సర్పంచ్, వార్డు సభ్యునికి పేరుపేరునా అభినందనలు తెలుపుతూ వారి భవిష్యత్ కార్యాచరణకు శుభాకాంక్షలు తెలియజేశారు

## అటవీ కళాశాలలో

# అగ్ని ప్రమాద నియంత్రణపై అవగాహన కార్యక్రమం







ములుగు,డిసెంబర్19(ప్రజాజ్యోతి): -సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన ములుగు అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గజ్వేల్ అగ్నిమాపక కేంద్రం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అగ్ని సురక్ష మరియు అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించడంతోపాటు ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు.అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన అగ్ని ప్రమాదాల నివారణ,జాగ్రత్తలు,అగ్నిమాపక పరికరాల సురక్షిత వినియోగం,చిన్నపాటి అగ్ని ప్రమాదాలు ప్రారంభ దశలోని ఎలా నియంత్రించాలని సిబ్బంది ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ఎస్ శ్రీనిధి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నియంత్రణపై వివరించారు. ఆచరణత్మకంగా చూపించిన గజ్వేల్ అగ్నిమాపక కేంద్ర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. రోజురోజుకు పెరిగిపోతున్న అగ్ని ప్రమాదాల నియంత్రణ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమని, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ధైర్యంగా అప్రమత్తంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాల పట్ల అతిప్రభావాలను కొంతమేరకైనా నియంత్రించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు వరి కోయిల్ తగలబెట్టడం వల్ల ఇబ్బందులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి

సీడ్ ఫాం పరిశ్రమల వల్ల రైతులకు నష్టమే జరుగుతుందంటున్నారు వరి కోసిన తర్వాత కొయ్యలు తగలబెట్టడంతో రైతులకు నష్టం

పరి కోయలం తగలబెట్టడంతో భూసారం పొటాషియం భూ సంబంధిత ఇబ్బందులు ఉంటాయి

వరి కోత తర్వాత రైతులకు వ్యవసాయ అధికారులు అవునా అవగాహన కల్పించకపోతే రైతులకు నష్టమని తెలుసుకోవాలి



మనోహరాబాద్, డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహర మండలంలో రైతులకు అవగాహన నిర్వహించాలి వ్యవసాయం పట్ల అవగాహన లేక రైతులు పొలంలో వరి కోత తర్వాత వరి కోయ్యలను తగలబెట్టి. భూసారని తగ్గిస్తూ పొటాషియం నైట్రోజన్ భూముల లేకుండా రైతులు చేస్తుంటే రైతులకు అవగాహన ఇయాల్సిన వ్యవసాయ నిమ్మకు నేనే తినటం వ్యవహరిస్తున్నారు. పరికోత తర్వాత జిలుగు, జనము వరి పొలాల్లో అలికి భూసారం పెంచుకోవాలి సేంద్రీయ పద్దతిలో భూ వ్యవసాయం చేయాలని రైతులకు సూచనలు చేయాలి. అలాంటి వ్యవసాయ అధికారులు ఎలాంటి అవగాహన ఇవ్వకపోవడంతో రైతులకు తెలియకుండా పొలంలో జరిగే వాటిని పరిశీలించకపోవడం సూచన ఏమని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఈ భూమిలో ఏ పంట పండుతదో అవగాహన ఎందుకు ఇవ్వడం లేదని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. సీడ్ ఫామ్ లతో సేంద్రీయ వ్యవసాయం దెబ్బతిం టుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

# విపత్తు సమయంలో అవసరమైన సేవలు

- విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్ ప్రావీణ్య, జిల్లా కలెక్టర్






సంగారెడ్డి, డిసెంబర్ 19, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి: - ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక, ప్రమాదాలు, వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపధ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ మాట్లాడుతూ .... జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో అనుకోని ప్రమాదాలు సంభవిస్తే అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ వైద్య ఆరోగ్య శాఖ రెవెన్యూ పోలీస్ యంత్రాంగంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని భారీ మధ్యతర సూక్ష్మ పరిశ్రమలలో ఆయా పరిశ్రమల స్థాయిలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలు పాటించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణ కోసం తరచూ అధికారుల బృందాలు పరిశ్రమలను తనిఖీ చేస్తూ అవసరమైన భద్రతా ప్రమాణాలు పరిశ్రమంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నట్లు, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు పారిశ్రామిక ప్రాంతాలలో చేపట్టినట్లు తెలిపారు.ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు తెలిపారు . విపత్తులు సంభవించిన సమయంలో సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ నెల 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. పలు పరిశ్రమలలో ప్రమాదాలు చోటుచేసుకుని మరణాలు సంబంచించడం ,వంటి విపత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహిం చాలని కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు. మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకు నేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి , జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ , ఎస్పీ రఘునందన్ రావు , జి ఏం , డి ఐ సి తుల్జా నాయక్ , జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు , డి టి ఓ అరుణ , కలెక్టరేట్ విపత్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు లింగ శేఖర్ , ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం




అల్లాదుర్గం డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గంలో శుక్రవారం నాడు మధ్యాహ్న భోజనం ప్రిన్సిపాల్ సహకారంతో స్వచ్చందంగా విద్యార్థుల కొరకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ మధ్యాహ్న భోజన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కె సత్తయ్య తన వచ్చిన మొదటి నెల వేతనాన్ని స్వచ్చందంగా పేద విద్యార్థుల కోసం 97,770 రూపాయలు మధ్యాహ్నం భోజనాన్ని అందించడానికి అందజేశారు.ఈ కార్యక్రమానికి నడిపించుట తన వంతు సాయంగా అధ్యాపకులు శ్యామరావు 5000, స్థానిక అధికార, అనదికరా సభ్యులు సహకారం అందిస్తున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడం వలన ఉదయము ఉపవాసము వచ్చి సరియైన విద్యను పొందటం లేదని గ్రహించడం జరిగిందన్నారు. విద్యార్థులు కడుపునిండా భోజనం తింటేనే చదువుకున్న విద్య అవగాహన అవుతుందని తెలిపారు. అందుకు తన వంతుగా మధ్యాహ్న భోజనం విద్యార్థుల కొరకు అధ్యాపకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వంట వండటానికి కార్యాలయ సిబ్బంది హేమలత ముందుకు వచ్చారు. గత మాసంలో ప్రార ంభించిన రాగి జావా ఉపహార కార్యక్రమం విద్యార్థుల కోసం కొనసాగిస్తున్నారు..ఈ కార్యక్రమల నిర్వహణ కు సహకారం అందిస్తున్న స్థానిక అధికార, అనాదికరులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తుకారాం, శ్యామ్ రావు, రవికుమార్, రవీందర్, నరసింహా రెడ్డి, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధం

– స్థానిక ఎస్ఐ విమల



**బంట్వారం, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధమని ఎస్ఐ విమల అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,,, మైనర్లు వాహనాలు నడపడం వలన తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఎవరైనా సరే తక్కువ వయసు గల వారికి బైక్ కార్ ఇచ్చినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈనెల 23న మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం

- చాలా కాలంగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు సొంతం చేసుకోవచ్చు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19(ప్రజా జ్యోతి) :** డిసెంబర్ 23న 'మీ డబ్బు మీ హక్కు' ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్ లో ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సొమ్ము యాజమానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బిఐ, ఐఆర్డీఐఏ, పీఎస్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా శిభిరాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధృవీకరణ చేసుకోవచ్చని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు తెలియకుండానే ఆర్థికపరమైన ఆస్తులు మిగిలి ఉండే అవకాశం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసుకుని, క్లెయిమ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఉద్గం.ఆర్బీఐ. ఓఆర్డీ.ఇన్ వెబ్ సైట్ లో ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామా మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యాజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో కలెక్టరేట్ లో నిర్వహించే శిభిరంలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సోండేపూర్ ఉపసర్పంచ్‌గా పాండు నాయక్



**పరిగి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలం సోండేపూర్ ఉపసర్పంచ్ గా పి.పాండు నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాండు నాయక్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు తండా వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోత్కూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన కొత్తపేట ఆనంద్‌ని సన్మానించిన చెంచు కాలనీ వాసులు



**దోమ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో మండల పరిధిలోని మోత్కూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొత్తపేట ఆనంద్ కుమార్ 284 ఓట్ల మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా సర్పంచ్,వార్డు మెంబర్ లను మోత్కూర్ గ్రామ చెంచు కాలనీ వాసులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ..గతంలో రెండు సార్లు ఎంపిటిసి ఒకసారి సర్పంచ్ గా ఓడిపోయిన నన్ను ఈ ఎన్నికల్లో మోత్కూర్ గ్రామ ప్రజలు,చెంచు కాలనీ వాసులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించడంతో భారీ మెజారిటీతో సర్పంచ్‌గా గెలుపొందడం జరిగిందని కావున తన విజయానికి కృషి చేసిన గ్రామ ప్రజలకు, చెంచుకాలనీ వాసులకు,కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చెంచు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడిపోయానని నిపంతో.. మతి భ్రమించి కలెక్టర్కు ఫిర్యాదు



**యాలాల్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి :** సర్పంచ్ ఎన్నికల్లో తన కొడుకు ఓడిపోయాడని నెపంతో మతిభ్రమించి తన కొడుకు చేత జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయించడం జరిగిందని యాలాల గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన శివయ్య, జిల్లా కోఆప్షన్ల సంఘం మాజీ అధ్యక్షులు అక్బర్ బాబలు తీవ్రంగా విమర్శించారు. గురువారం జిల్లా కలెక్టర్కు యాలాల సర్పంచ్ ఎన్నికలపై ఫిర్యాదు చేసిన సిద్రాల శ్యాం ప్రసాద్. విషయంపై శుక్రవారం యాలాల మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన శివయ్య, మాజీ కోఆప్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ఉప సర్పంచ్ శోభారాణి,ఇతర కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాలాల మండల కేంద్రంలో ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శివయ్య 269 ఓట్ల భారీ మెజార్ తో గెలుపొందడం జరిగిందని చెప్పారు. సిద్రాల శ్యాం ప్రసాద్ ఓటమిని అంగీకరించని ఆయన తండ్రి శ్రీనివాస్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. కొంతమంది గ్రామస్తులు ఇక్కడ ఓటు హక్కు ఉండి బతుకుతెరువు కోసం బయటకు వెళ్తే వారు వచ్చి ఓటు వేస్తే వారిని బోగస్ ఓటరుగా శ్రీనివాస్ పేర్కొంటున్నారని తీవ్రంగా విమర్శించారు. సర్పంచి ఎన్నికల్లో తన కొడుకు ఓడిపోవడంతో సిద్రాల శ్రీనివాస్ కు మతి భ్రమించిందని, ఏమి చేయాలో తెలియక ఎస్పై పై, ఎన్నికల అధికారిపై నిందలు మోపుతున్నారని వారు విమర్శించారు. దమ్ముంటే వచ్చే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపొంది తీరాలని వారు ఆయనకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభ రాణి, కాంగ్రెస్ నాయకులు నాగయ్య, అశోక్, లాలు, గుర్నాపూర్ నర్సింలు తదితరులు ఉన్నారు.

## రాపోలు, రావులపల్లిలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల ఘన విజయం

– గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు కొప్పుల మహేష్ రెడ్డి సన్మానం



**పరిగి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలంలోని రాపోలు, రావులపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఎర్రవాండ్ల హేమలత, గంధం కృష్ణ కుమార్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. రాపోలు గ్రామ ఉపసర్పంచ్ చాకలి విజయలక్ష్మి, రావులపల్లి గ్రామ ఉపసర్పంచ్ బాలరాజు, అలాగే వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు ఐక్యతతో పని చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి తీసుకుంటున్న కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా అందించాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కొత్తగా ఎన్నికైన సర్పంచులు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సయ్యద్ పల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రవి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జాక్ రవికుమార్, ఎర్రవాండ్ల కృష్ణతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మడ్ ఫోర్డ్‌లో నూతన పవర్ బోర్‌వెల్ ప్రారంభం

స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్‌తో తాగునీటి సమస్యకు పరిష్కారం-ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గం, వార్డు నంబర్-3 పరిధిలోని మడ్ ఫోర్డ్ ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా మంజూరైన నిధులతో ఏర్పాటు చేసిన నూతన పవర్ బోర్‌వెల్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం ప్రారంభించారు.మడ్ ఫోర్డ్ ప్రాంతంలోని తిరు తుల్కంతమ్మన్ దేవాలయానికి వచ్చే భక్తులు, అలాగే సమీప బస్తీ వాసులు ఎన్నో ఏళ్లుగా తీవ్ర మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి నూతన పవర్ బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. శుక్రవారం బస్తీ వాసుల ఆనందోత్సాహాల మధ్య పవర్ బోర్‌వెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో బస్తీ వాసులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు మహేష్, ఉత్తరయ్య, జమీల్, వినోద్, శ్రీనివాస్ గౌడ్, మురళీ, ఈపూరి వినోద్, షణ్ముఘం, మధు, నాగరాజు, రవి, పరమేష్, లయన్ వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సు వృత్తి అమ్మ చేసే సేవ లాంటిదే

ఈశ్వరీ బాయి మెమోరియల్ నర్సింగ్ కాలేజీ ఫేర్ వెల్ & ఫ్రెషర్స్ డే వేడుకలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి, డిసెంబర్ 19. (ప్రజా జ్యోతి) :** ఈశ్వరీ బాయి మెమోరియల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ఫేర్ వెల్ & ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో కళాశాల యాజమాన్యం వారు నిర్వహించారు. ఈ వేడుకలకు యాజమాన్యం ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదికపై విద్యార్థినీ, విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు, అకడమిక్ సర్టిఫికెట్ లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజానికి సేవ చేసే అదృష్టం నర్సుల రూపంలో మీకు వచ్చిందని, హాస్పటల్స్‌లో మీది తల్లి పాత్ర వంటిదని, మీ సేవల ద్వారా ప్రజలకు ఆత్మీయులుగా మారి, మిమ్మల్ని కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. పేద, మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు అందు బాటులో మంచి విద్యని అందిస్తూ ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రా రెడ్డి, డాక్టర్ కృష్ణా రెడ్డి, మేఘనా రెడ్డికు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ షైనీ జాన్, స్కూల్ హెడ్ విజిత వాణి, కాంగ్రెస్ నాయకులు బద్రీనాథ్ యాదవ్, అరవింద్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేయాలి

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో సుధీర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పి సమావేశ మందిరం, చైర్మన్, సీఈఓ ఛాంబర్ లతోపాటు వివిధ సదుపాయాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జెడ్పి ఆవరణలో ఆహ్లాదంగా ఉండేవిధంగా పచ్చదనం కలిగి ఉండేలా చెట్లను నాటాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ ఉన్నారు.

## ఐడిపియల్ భూములను పరిరక్షించాలి-వామపక్ష పార్టీలు సిపిఐ, సీపీఎం



**బాలానగర్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఐడిపియల్ భూములను కాపాడాలని సిపిఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ఐడిపియల్ దగ్గర శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని వారు మాట్లాడుతు ప్రభుత్వం వేసిన విచారణ కమిటీనీ స్వాగతిస్తున్నామని, విచారణ కమిటీ నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, ఐడిపిఎల్ ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలరీత్యా ఉపయోగించేలా చేయాలనీ అన్నారు. ఐడిపిఎల్ కంపెనీలో పని చేసిన కార్మికులు కంపెనీ లాకౌట్ సందర్భంగా తీవ్రంగా నష్టపోయిన కార్మికులకు సహాయం చేయాలని, ఐడిపిఎల్ భూమిని కబ్జా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని 900.20 ఎకరాల భూమి కాపాడాలని అన్నారు. గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు బహిరంగంగా నువ్వంటే నువ్వు కబ్జాలు చేసామని చెబుతున్న విచారణ కమిటీ వేసిన అక్కడ కానీ కబ్జాలలో నిర్మాణ పనులు జరగడం వెనకాల ఏ ప్రమేయం ఉందో ప్రజలకు అర్థం కాకుండా ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఐడిపిఎల్ భూమిని కాపాడాలని అన్నారు. ఇంద్రనగర్ బస్తీలో గత 30-40 సంవత్సరాల నుండి నివాసముంటున్న నిరుపేదలకు పట్టాలిచ్చి కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం పార్టీలు డిమాండ్ చేశాయి. లేని పక్షంలో మిగిలిన నిరుపేద ప్రజలందరినీ ఐక్యం చేసి భూ గుడిసెలను వేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు, సిపిఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, హరినాథ్, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, కె.మనోజ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కీం దరఖాస్తులకు ఆహ్వానం

– జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.రాజేశ్వరి




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం (ఫాల్ సీజన్-2025) కింద విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్,పీహెచ్‌డీ చదువుతున్న మైనారిటీ విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్. రాజేశ్వరి తెలిపారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ తదితర దేశాలలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో 01-07-2025 నుంచి 31-12-2025 మధ్య ప్రవేశం పొందిన అర్హత గల విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో 19-01-2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్షిప్‌తో పాటు రూ.60 వేల వరకు వన్‌వే విమాన చార్జీ అందజేస్తామని పేర్కొన్నారు. అర్హత కలిగిన వికారాబాద్ జిల్లా మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ, ఐడీఓసీ భవనం లేదా 7993357103, 9912144364 నంబర్లను సంప్రదించవచ్చున్నారు.

## అన్నిదానాల కన్న అన్నదానం మిన్న- అన్నదానం ప్రారంభించిన జంపన ప్రతాప్







**బోయిన్‌పల్లి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** అమావాస్యను పురస్కరించుకొని న్యూ బోయిన పల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై, ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్నీ దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని పేర్కొంటూ, సమాజంలో సేవా భావన మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్ మాట్లాడుతూ, గత 34 ఏళ్లుగా ప్రతి నెల అమావాస్య రోజు నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహా, శ్రీకాంత్, రామారావు, కృష్ణ, అరుణ్ యాదవ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే జనం జై.. ప్రజల గుండెల నిండా గులాబీ జెండా

**- రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు చూపిద్దాం...**

**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మెడ**

కథలాపూర్, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే జనం జై..కొట్టారని రానున్నఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు చూపిద్దామంటూ తన మాటలతో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీనరసింహారావు కార్యకర్తలకు జోష్ ను నింపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ముందుగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్లకు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు



తెలియజేశారు. ప్రజలకు స్వపరిపాలన అందించాలని, నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ప్రజాప్రతినిధి ముందుండాలని సూచించారు. ఇదే జోష్ తో రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సత్తా చాటాలని అందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఎన్నికల బరిలో ఓడిన సర్పంచులు ధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, విద్యాసాగర్ రావు, కిరణ్ రావు, బాలు, గోపు శ్రీనివాస్, వేముల గంగరాజం, నూతన సర్పంచులు నవీన్, రమేష్, అన్నారపు నర్సయ్య తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పించేన్లు,వితంతు, వికలాంగుల పించెన్లు గ్రామం లో ఇచ్చె విధంగా చేయాలి.

వేములవాడ డిసెంబర్, 19:ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి గ్రామం లో స్టేట్ బ్యాంకు శాఖ సెంటర్ ద్వారా పించెనులు ఇచ్చేవారు గత దీపావళి పండగ నుండి



పించెన్లు ఇవ్వడం లేదు కారణం ఏమియైనప్పటికి వ ృద్ధులు, వికలాంగులకు, పించెన్లు అందక వారు ఇబ్బంది పడుచున్నారు, మర్రిపల్లి గ్రామము లో చుట్టూ ప్రక్క గ్రామము ల పించెన్ దారుల కొరకు ఒక ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేయవలిందిగా కోరుచున్నారు. సంబందించిన అధికారులు వారి అసౌకర్యం గుర్తించి చర్యలు తీసుకోవాలి అని కోరుచున్నారు.

## గ్రూప్ 3 ఉద్యోగం సాధించిన శ్రీకాంత్



రామడుగు,డిసెంబర్ 19(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 3 ఫలితాలలో రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఫైండ్ల శ్రీకాంత్ ఎన్నికయ్యాడు. శ్రీకాంత్ ఇప్పటికే హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్– 3 ఉద్యోగం పొంగడంతో తల్లిదండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లెల సర్పంచ్ కు ఘన సన్మానం.

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19( ప్రజాజ్యోతి)



జిల్లెల గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన దుబ్బాక రజిత రమేష్ లను శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు జంగలపెల్లి కుమార్,కెమసారం తిరుపతి,బిజిగిరి నవీన్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దుబ్బాక రమేష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తోపాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని జిల్లెల గ్రామానికి చేసిన సేవలను గుర్తించి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసి మారేని ఉన్నత పదవులు రావాల్సిందిగా కోరారు.

## అనారోగ్యంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

హుజురాబాద్ , డిసెంబర్ 19, ప్రజాజ్యోతి : పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్ర శ్రీనివాస్ (55) అనారోగ్యంతో గురువారం రాత్రి మ ృతి చెందారు. మ ృతుడు శ్రీనివాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతూ చికిత్స పొందుతున్నాడు. గురువారం రాత్రి ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మ ృతి చెందాడు. ఆయన సుమారు 20



యేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షునిగా, 29వ వార్డు అధ్యక్షునిగా పని చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మ ృతి చెందిన విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వోడితెల ప్రణవ్ మ ృతదేహాన్ని సందర్శించి, మ ృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## హిజాబ్ పై చెయ్యి వేసిన బీహార్ సీఎం తీరుపై ఆగ్రహం

**- నితీశ్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- జమే మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన**

కోరుట్ల, డిసెంబర్ 19 ప్రజాజ్యోతి హార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళల పట్ల ప్రదర్శించిన అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ జుమా నమాజ్ అనంతరం జమే మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో మస్జీద్ ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో జమాతే ఉల్మ హింద్ జిల్లా అధ్యక్షులు ముఫ్తి సయ్యద్ మాజర్ ఖస్మి పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఒక ప్రజా సభలో ముస్లిం హిజాబ్ ధరించిన డాక్టర్ పై నితీశ్ కుమార్ చేసిన ప్రవర్తన అత్యంత దారుణమని విమర్శించారు. హిజాబ్‌ను లాగడం ద్వారా ఆయన తన మానసిక విక ృతిని ప్రదర్శించారని ఆరోపించారు. ఈ ఘటన మతభేదం లేకుండా దేశంలోని ప్రతి మహిళ గౌరవానికి జరిగిన అవమానమని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగం మహిళలకు హిజాబ్ ధరించే పూర్తి హక్కును కల్పిస్తుందని, ఆ హక్కును ఏ రాజకీయ నాయకుడూ లాక్కోలేదని మాజర్ ఖస్మి



అన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం దేశానికి తలవంపుగా మారిందని, ఇది మహిళల హక్కులపై, ముఖ్యంగా ముస్లిం మహిళల స్వేఛపై నేరుగా చేసిన దాడిగా పేర్కొన్నారు.మహిళల సాధికారత, స్వేఛ గురించి మాట్లాడే ప్రభుత్వాల పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత విచారకరమని ఆమె అన్నారు. నితీశ్ కుమార్ దేశ మహిళలందరికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్షుడు మసిఉద్దీన్, కోశాధికారి అక్రమ్ ఖాన్,అజర్ భాయ్,నయీమ్, షబ్బీర్,సుజాయిత్ అలీ,ఇరానే ముస్తఫా, ఖలీద్,హమీద్ తదితరులు పాల్గొన్నారు

## జామే మస్జీద్ నూతన కార్యవర్గానికి సన్మానం

**- కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెలేరే అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం**

కోరుట్ల డిసెంబర్ 19 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని జామే మస్జీద్‌కు



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మైనార్టీ రిపోర్టర్ వెలేరే అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామే మస్జీద్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మసిఉద్దీన్, కోశాధికారిగా ఎన్నికైన అక్రమ్ ఉల్ల ఖాన్, బషీరుద్దీన్ లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందరరేగా మైనార్టీ రిపోర్టర్ వెలేరే అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి మాట్లాడుతూ, జామే మస్జీద్ నూతన కార్యవర్గం పట్టణంలోని ముస్లిం సమాజ ఐక్యత, అభివ ృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మస్జీద్ పరిపాలనలో పారదర్శకతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మసిఉద్దీన్ మాట్లాడుతూ, తమపై ఉంచిన విశ్వాసానికి క ృతజ్ఞతలు తెలుపుతూ, జామే మస్జీద్ అభివ ృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు సమాజ హితానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కోశాధికారి అక్రమ్ ఉల్ల ఖాన్ మాట్లాడుతూ, ఆర్థిక వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తూ మస్జీద్ అభివ ృద్ధికి క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాత్రికేయులు ముబిన్,సాజిద్, ముక్రం బైగ్, సలావుద్దీన్,సుజాయిత్ అలీ, జమీల్,వాజిద్,అద్నాన్, నజీబ్,ముజాహిద్,వాసిక్ ఉర్ రహమాన్,సులేమన్ కోరుట్ల ప్రముఖ న్యాయవాది ఫసివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో న్యూ భారత్ సానిటరీ షాప్ ప్రారంభం

కోరుట్ల, డిసెంబర్ 19 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని పాత బస్‌స్టాండ్



సమీపంలో న్యూ భారత్ సానిటరీ షాప్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందరరేగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.న్యూ భారత్ సానిటరీ షాప్‌లో అత్యుత్తమ నాణ్యత కలిగిన సానిటరీ వస్తువులు, బాత్రూమ్ ఫిట్టింగ్స్, ఆధునిక డిజైన్ టైల్స్, వాటర్ ట్యాంకులు, పైపులు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వినియోగదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా ఈ షాప్‌ను ప్రారంభించినట్లు అన్నారు.ఈ సందరరేగా పలువురు మాట్లాడుతూ, కోరుట్ల పట్టణ ప్రజలకు అవసరమైన సానిటరీ వస్తువులు ఒకేచోట లభించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. న్యూ భారత్ సానిటరీ షాప్ వ్యాపారం మరింత అభివ ృద్ధి చెంది, యజమానులకు మంచి పేరు ప్రతిష‘లు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రిపోర్టర్స్ వెలేరే అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి, జమే మస్జీద్ కమిటీ అధ్యక్షులు మసిఉద్దీన్,ముక్రం బైగ్,సలాఉద్దీన్ జమీల్,ముజాహిద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం, నసిర్ అలీ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులందరికీ దంత పరీక్షలు పక్కాగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రధాన ఆస్పత్రిలో దంత వైద్య చికిత్స తీరు పరిశీలన..**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏ ఒక్క విద్యార్థి దంత సమస్యలతో బాధపడకుండా చూడాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి విద్యార్థులందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంకమ్మ తోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యులు దంత వైద్య చికిత్స నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నుంచి వైద్య చికిత్స తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దంత వైద్యులు చేస్తున్న పరీక్షలను పర్యవేక్షించి విద్యార్థులతోనూ మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తున్న దంత వైద్య సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని



సూచించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో దంత వైద్యులు ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు వైద్యుల బ ృందం 12 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నామని, ఇందులో దంత సమస్యలతో బాధపడుతున్న వారిని 1500 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 23 వరకు మొదటి విడత క్యాంపులను పూర్తిచేయాలని ఆదేశించారు. జనవరి ఫస్ట్ నుంచి రెండో విడత పరీక్షల నిర్వహణ ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాలను వైద్యులు నిర్వహిస్తున్నారని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రభుత్వ ఆసుపత్రులకు దీటుగా వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. దంత వైద్య పరీక్షలను పకడ్బంధిగా నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జి వీరారెడ్డి, ఆర్ఎంవో నవీనా వైద్యులు రవి ప్రవీణ్, రణధీర్, ప్రవీణ్, రాజిరెడ్డి, మంగ, శరత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ ఎంపికలు

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19( ప్రజాజ్యోతి) శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ ఎంపికలు జరిగాయి. మార్చ్ 17 నుండి 21 వరకు వి ఐ టి, వెల్లూర్ లో పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునావర్ మాట్లాడుతూ అంతర విశ్వవిద్యాలయ పోటీలు ప్రతిష్టాత్మకమైనవని, వీటిలో బహుమతులు గెలుచుకుంటే పేరు ప్రఖ్యాతులు పెరుగుతాయని విశ్వవిద్యాలయ పరిధిలోని క్రీడాకారులు తమ శక్తి మేరకు శ్రమించి పోటీలలో ప్రతిభ చాటి విశ్వవిద్యాలయానికి పేరును తీసుకురావాలని



విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.క ృష్ణకుమార్, పిడి విజయకుమార్, డా. మనోజ్ కుమార్ వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు హ్యాండ్ బాల్ కోచ్ లు వెంకటేష్, శ్రీనాథ్, అమరేందర్ వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతులకు వరం 'యూరియా బుకింగ్ మొబైల్ యాప్'

**అవగాహన సదస్సులో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి**

బీర్ పూర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి): రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా, పారదర్శకమైన పద్ధతిలో యూరియాను పొందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా బుకింగ్ మొబైల్ యాప్' రైతులకు ఎంతో మేలు చేస్తుందని మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు, ఏఈఓల ఆధ్వర్యంలో కండ్లపల్లి, మంగేల మరియు సిరిపురం, కొల్వాయి, రైతు వేదికలలో శుక్రవారం రైతులకు ఈ యాప్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఏఓ తిరుపతి మాట్లాడుతూ.. రైతులు తమ ఇంట్లోనే ఉండి మొబైల్ యాప్ ద్వారా మండలంలోని అన్ని ప్రైవేట్ దుకాణాలు, సొసైటీలు మరియు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో ఉన్న యూరియా నిల్వలను తెలుసుకోవచ్చని





వివరించారు. ఒకసారి బుక్ చేసుకుంటే అది 24 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.

నిబంధనల ప్రకారం కోటా:

ఈ యాప్ ద్వారా వరి పంటకు ఎకరాకు 2.5 బస్తాలు, మొక్కజొన్న పంటకు ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియాను కేటాయించడం జరుగుతుందని ఏఈఓలు అయ్యోరీ వినోద్, వడ్లూరి శిరీష రైతులకు వివరించారు. డీలర్లు మరియు రైతులు ఈ యాప్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలో వారు ప్రాక్టికల్‌గా వివరించారు.

మహిళా సంఘాల సహకారం:

ఐకేపీ ఏపీఎం బి. ప్రమీల మాట్లాడుతూ.. రైతులకు ఈ యాప్ వినియోగంలో మహిళా సంఘాల వీఓఏలు, సంఘ సభ్యులు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. తద్వారా సామాన్య రైతులకు కూడా ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ఏఓ ఎన్. తిరుపతి, ఏఈఓలు వినోద్, శిరీష, ఐకేపీ ఏపీఎం ప్రమీల, సీసీలు తిరుపతి, గంగాధర్, వివిధ గ్రామాల వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సియోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు..

ముత్తారం డిసెంబర్,19 (ప్రజా జ్యోతి) యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని సీయోను చర్చ్ పాస్టర్ కలువల సామ్యూల్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందరరేగా అడవి శ్రీరాంపూర్ ముత్తారం గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించి, క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి



భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీయోను సంఘముల పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్ మంథని ప్రసాద్, ఈర్ల సదానందం, పెద్దులు (తిమోతి), పారునంది కొమురయ్య, శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

కొనరావుపేట: డిసెంబర్.19(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ కుల బాంధవులు ఉపసర్పంచ్ మానుక సత్యం తో పాటు వార్డు సభ్యులు చీకటి మధు చీకటి శైలజ మానుక రాజు మానుక లావణ్య లను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా నిర్వహించిన కార్యక్రమంలో కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమిష్టిగా క ృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని సూచించారు. సన్మాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు కూడా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చీకటి శంకర్ ముదిరాజ్ కుల బంధువులు సంఘ సభ్యులు పాల్గొని నూతన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సత్తుపల్లిలో యూనియన్ బ్యాంక్ సామాన్లు జప్తు

- రూ 52.లక్షల అద్దె చెల్లింపు జాప్యంపై హైకోర్టు ఆదేశాలు





**సత్తుపల్లి డిసెంబర్ 19(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణం మెయిన్ రోడ్డు లో గల యూనియన్ బ్యాంక్ గత 8 సంవత్సరాలుగా యజమానికి అద్దె చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని సత్తుపల్లి పట్టణ లోని యూనియన్ బ్యాంక్ పై ఇంటి యజమాని చలసాని సాంబశివరావు కోర్టులో దావా వేశారు.పూర్వాపరాలు పరిశీలించిన హైకోర్టు తక్షణం అద్దె చెల్లించాలని,బ్యాంకు ను ఆదేశించింది.అయితే కోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గురువారం బ్యాంకులోని సామాగ్రిని జప్తు చేసి,ఇంటి యజమానికి డబ్బులు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జిల్లా కోర్టు సిబ్బంది సత్తుపల్లి పట్టణం లోని యూనియన్ బ్యాంకు లో ఉన్న కుర్చీలు ,టేబుల్స్,కూలర్లు ఇతరత్రా సామాగ్రిని జప్తు చేశారు.ఈ సందరరేగా ఇంటి యజమాని చలసాని సాంబశివరావు మాట్లాడుతూ, 2018 నుండి తనకు చెల్లించాల్సిన అద్దెను సక్రమంగా చెల్లించకుండా, ఇబ్బందులు పెడుతున్నారని, సుమారు రూ.52 లక్షల రూపాయలు తనకు రావాల్సి ఉందని,ఈ మేరకు హైకోర్టును ఆశ్రయించడంతో వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ లోపు పూర్తి బకాయిని చెల్లించి ఇంటిని కాళీ చేయాలని ఆదేశాలు ఇచ్చిన బ్యాంకు అధికారులు పట్టించుకోలేదని,దీంతో ఆగ్రహించిన కోర్టు తక్షణం బ్యాంకు లోని సామాగ్రిని జప్తు చేయాలని ఆదేశించిందని.ఈ క్రమంలోనే బ్యాంకు సిబ్బంది సామాగ్రిని జప్తు చేస్తున్నట్లు తెలిపారు.2013లో ఆంధ్రా బ్యాంకుకు తన ఇంటిని అద్దెకి ఇచ్చామని 2013 నుండి 2018 వరకు మాత్రమే అగ్రిమెంట్ ఉందని,2018 తర్వాత అగ్రిమెంట్ రెన్యువల్ చేయించుకోకపోగా,అద్దె కూడా చెల్లించకుండా అక్రమంగా తన ఇంటిలో బ్యాంకు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని,సుమారు రూ 52 లక్షల బకాయి రావాల్సి ఉందని సాంబశివరావు తెలిపారు.

### సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి

# ముస్తాబవుతున్న పంచాయతీ కార్యాలయాలు







**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ఈనెల 20న పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సర్పంచ్ పదవీ బాధ్యతలు కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు ప్రభుత్వం తేదీలు ఖరారు చేసింది. ఈ నెల 22 తేదీన సోమవారం నాడు తొలి సమావేశాలు నిర్వహించాలని పం చాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేయడంతో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచులు పంచాయతీ కార్యాలయాలను ముస్తాబు చేయిస్తున్నారు. కొన్నిచోట్ల సొంతంగా ఖర్చులతో పంచాయతీలకు రంగులు వేయిస్తున్నారు. ఈ క్రమంలో రఘు నాథపాలెం మండలంలో చిమ్మపూడి,పాపటపల్లి, కోటపాడు, రేగుల చిలక, కోయచలక చాలాచోట్ల పంచాయతీ కార్యాలయాలకు రంగులు వేయిస్తున్న ద ృశ్యాలు కనిపించాయి. అలాగే పంచాయతీలో సర్పంచ్ కుర్చీతో పాటు, వార్డు సభ్యులకు ప్రత్యేకంగా ఫర్నిచర్ ఏర్పాటు చేయిస్తున్నారు. పంచాయతీ కార్యాలయాన్ని శుభ్రం చేసి, రంగు లద్దుతూ కొత్త పాలకవర్గ స్వాగతానికి ముస్తాబు చేస్తున్నారు. కొత్త సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యుల పేర్లను బోర్డులపై చెక్కు తుండగా, సమావేశ హాల్ను సైతం అం దంగా తీర్చిదిద్దుతూ పాత బోర్డులను మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేస్తున్నారు.గ్రామాభివ ృద్ధికి కొత్త పాలకవర్గం చర్య లు ప్రారంభించనున్నందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### కేశవాపురం సర్పంచ్‌గా సంచలన

# విజయం సాధించిన వనిగండ్ల మాధవరావు



**తల్లాడ, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్):** లితల్లాడ మండలంలోని కేశవాపురం సర్పంచిగా వనిగండ్ల మాధవరావు సంచలన విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉన్న ఆయన సమీప కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి వడ్లముడి వెంకటేశ్వరావుపై విజయం సాధించారు. ఉప సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన సాధం రమేష్ ను ఎన్నుకున్నారు. ఇరు పార్టీల నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికల పోరును తీసుకొని చరిత్రలో కనివిని రీతిలో మాధవరావు విజయభేరి మోగించారు. ఎంతో సౌమ్యుడుగా పేరు పొందిన ఆయన గెలిసి తన సత్తాను నిరూపించుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రెండు వార్డులు, బీఆర్ఎస్ పార్టీకి మూడు వార్డులు, తెలుగుదేశం పార్టీకి ఒక వార్డులను కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ నుండి చిన్నంశెట్టి శ్రీకాంత్, సాధం రమేష్, బీఆర్ఎస్ నుండి వనిగండ్ల పద్మావతి, పసుపులేటి రామక ృష , మాగంటి దేవదానం, తెదేపా నుండి కట్ట భద్రమ్మ వార్డు సభ్యులుగా గెలుపొందారు. ఈ సందరరేగా మాధవరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు. ఈ సందరరేగా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా క ృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ రోడ్డులో కోతుల బెడద నివారించండి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**సత్తుపల్లి డిసెంబర్19(ప్రజా జ్యోతి)** పట్టణ పరిధిలోని క ృష మందిరం సమీపంలో గల రాజీవ్ రోడ్డులో కోతుల బెడద తీవ్రంగా ఉంది.పదుల సంఖ్యను దాటి కోతుల మంద ఇళ్ళ పైకి దాడీ చేస్తున్నాయి. ఇటీవల ఇద్దరు విశ్రాంత ఉపాధ్యాయులు సైతం కోతుల దాడీలో గాయపడ్డారు.కోతుల ఆగడాలు తీవ్రమవు తున్నందున తగిన చర్య తీసుకోవాలని కోరుతూ రాజీవ్ రోడ్డు నివాసులు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ నరసింహకు తమ సంతకాలతో కూడిన వినతిపత్రం తయారు చేసారు.ఈ వినతి పత్రాన్ని మధుసూదనరాజు,నాగేశ్వరరావు శుక్రవారం అందచేశారు. కమిషనర్ నరసింహ మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో కోతులను పట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.కొద్ది రోజులలోనే రాజీవ్ రోడ్డు ప్రజల ఇబ్బందిని తొలగిస్తామని హామీ ఇచ్చారు.

### ముదిగొండ సిపిఎం నూతన

# సర్పంచ్ కట్టకూరి ఉపేంద్రకు ఘన సన్మానం

మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాదు

**ముదిగొండ డిసెంబర్ 19(ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన ముదిగొండలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించిన సిపిఎం నూతన సర్పంచ్ కట్టకూరి ఉపేంద్ర ని ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు ముదిగొండ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెప్పించాలని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య పండ్రేగుపల్లి మాజీ సర్పంచ్ పాము సిల్వరాజు వెంకటాపురం బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి షేక్ లాల్ సాబ్ నాగేశ్వరరావు నాయుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# అప్రమత్తతో సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ఫోన్ నెంబర్, వ్యక్తిగత వివరాలు బయట ఇవ్వద్దు

- సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి

- సైబర్ క్రైమ్ నియంత్రణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సాంకేతికత అభివ ృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవ ృత్తి మారుతున్నదని, ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని,బహుమతులు గెలిచారు, రుణం మంజూరైందని, డిస్కౌంట్, వ్యాపారాల రిటర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదని అన్నారు.సైబర్ నేరాలలో అధికంగా బాగా చదువు కున్నవారు చిక్కుకుంటున్నారని, ఆన్ లైన్ గేమింగ్ లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు.మనం ఫోన్ బ్యాంకు లాగా మారి పోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాంకుకు వెళ్లే అవసరం ఉండటం లేదని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఫోన్ లో ఉన్నప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ఫోన్ వివరాలు ఇవ్వవద్దని అన్నారు.మనం ఫోన్ లో ముఖ్యమైన పాస్ వర్డ్ లను రెగ్యులర్ గా మారుస్తూ ఉండాలని అన్నారు. ఫోన్ లో సులువైన పాస్ వర్డ్ పెట్టుకోవద్దని అన్నారు. మనం ఇతరులకు ఫోన్ ఇవ్వవద్దని, ఇంట్లో పిల్లలకు ఇచ్చే సమయంలో మన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలోసైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ జి. బిక్షం రెడ్డి, డి ఎస్.పి సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్, సిఐ కే. నరేష్, డి.ఆర్.ఓ. ఏ.పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఏ ఎన్నిక నైనా సునాయాసంగా గెలుద్దాం

- పూర్వ వైభవం ఎదురోడ్డి తెచ్చుకుందాం సండ్ర

- కల్లూరు మండల నూతన సర్పంచులు ఉప సర్పంచుల అభినందన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య







**కల్లూరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో డి న్ పి ఫంక్షన్ హాల్లో శుక్రవారం కల్లూరు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ 12 మంది నూతన సర్పంచ్ లను సండ్ర ఘనంగా సత్కరించారు. కల్లూరు మండలంలో 23 పంచాయతీలకు మొన్న స్థానిక ఎన్నికలు జరిగాయి. నారాయణపురం మరియు బత్తుల పల్లి గ్రామాలు ఏకగ్రీవం, యజ్ఞ నారాయణపురం వార్డు సభ్యులు ఏకగ్రీవం జరిగాయి. మిగతా 21 గ్రామ పంచాయతీలలో మొన్న జరిగిన ఎన్నికల బరిలో 12 మంది టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. స్థానిక ఎన్నికల సమరంలో విజయం సాధించిన టిఆర్ఎస్ నూతన సర్పంచ్ లను ఉప సర్పంచ్ లను మరియు వార్డు సభ్యులను కల్లూరు మండల టిఆర్ఎస్ శ్రేణుల అభిమానుల కార్యకర్తల నడుమ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఘనంగా అభినందించి పట్టు వస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సండ్రా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పంచాయతీలలో వ్యక్తులను బట్టి ఎన్నుకుంటారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు అధికార యంత్రాంగాలతో భయభ్రాంతులకు గురిచేసిన కాంగ్రెస్ నాయకులు ఎన్ని ప్రలోభాలకు పెట్టిన ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన నిలబడి సత్తుపల్లి నియోజకవర్గ వారీగా ఎక్కువ సర్పంచ్ లను గెలిపించారని రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలలో ఐకమత్యంతో టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని కల్లూరు మున్సిపాలిటీపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని మండల శ్రేణులకు సూచించారు. రెండు సంవత్సరాల ప్రజాపాలనలో మొన్న జరిగిన ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం లో ఎక్కువ సర్పంచ్ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ సాధించుకున్నారు. అంటే గత టిఆర్ఎస్ పాలనలో జరిగిన, చేసిన అభివ ృద్ధి క ృషి అని అన్నారు. అనంతరం కల్లూరు మండల నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపు కొరకు క ృషి చేసిన కల్లూరు మండల టిఆర్ఎస్ శ్రేణులు మరియు కార్యకర్తలు, అభిమానులకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జె డ్పి టి సిలు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, మేకల క ృష , మండల అధ్యక్షులు పాలెపు రామారావు, దేవరపల్లి నాగ ప్రసాద్, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు, కోరుకొప్పు ప్రసాదు, బి ఆర్ ఎస్ మండల కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్







వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృషా రావు, ఎన్‌డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మలతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కానారేన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.ఈ సందరరేగా ప్రధాన కార్యదర్శి ఎన్‌డిఎంఏ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. వీడియో కానారేన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృషా రావు మాట్లాడుతూలి , ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ , గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అధికారులకు వివరించారు.అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఇరిగేషన్ ఈజీ అర్జున్ రావు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు, డి సెక్షన్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

మొదటిపేజీ తరువాయి..

సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. టన్నెల్స్ అన్నింటినీ శరవేగంగా పూర్తి చేసి అన్నదాతలకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పుకొచ్చారు. పాలేరుకు గోదావరి జలాలు వస్తేనే సీతారామ లక్ష్యం పూర్తవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తుమ్మల. మరోవైపు స్వామి నారాయణ స్కూల్ నిర్మాణం జరుగుతోందని.. వెలుగుమట్ల అర్బన్ పార్క్ నిర్మాణం పూర్తి చేసి మంచి మ్యూజియం, పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాను అన్ని విధాలా నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న పనులను వివరించారు. పర్యాటక ప్రాంతంగా ఖమ్మంను అభివృద్ధి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి. ప్రపంచస్థాయి డిజైన్‌తో నగరంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ పూర్తి కావొచ్చిందని వెల్లడించారు. ఖిల్లాకు రోప్ వే పనులు ప్రారంభమయ్యాయని.. జూన్ నాటికి మున్నేటిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పూర్తి కావొచ్చిందని.. అలాగే శిల్పారామం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెడికల్ కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఖమ్మంలో హరిత హోటల్ నిర్మాణం చేయబోతున్నామని చెప్పారు. 20ఎకరాలను టీటీడీకి అందజేస్తున్నామని.. వారి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మిగిలిన అన్ని చెరువులకూ కృష్ణా జలాలు అందజేస్తున్నామని అన్నారు.

## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను



సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

### ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
### షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్19(ప్రజాజ్యోతి): దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో



పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు.



## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు.



మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

మొదటిపేజీ తరువాయి..

ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. శుక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి–జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

## పంచాయితీలకు సెలవ్ పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

### ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 19(ప్రజాజ్యోతి): పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## యూపీఎస్సీ ఫలితాల్లో అదిలాబాద్ జిల్లా వాసి ప్రతిభ

మొదటిపేజీ తరువాయి..

మధ్యతరగతి వ్యవసాయ కు టుంబానికి చెందిన నోముల అనసూయ – గంగన్న కుమారు డైన సాయికిరణ్ చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉం డేవాడు. సాయి కిరణ్ విద్యా భ్యాసం ఒకటో తరగతి నుండి ఆరవ తరగతి వరకు వివేకా నంద పాఠశాల తెలుగు మీడి యంలో చదివాడు. ఏడవ తర గతి నుండి అభ్యాస గురుకు లంలో 10వ తరగతి వరకు చ దవాడు. సాయికిరణ్ పదో త రగతి వరకు తెలుగు మీడి యం అదిలాబాద్ లోనే చద వడం విశేషం. ఇంటర్ హైదరా బాద్ లో ఎస్సార్




కాలేజ్ లో చదివాడు. బీటెక్ కరీంనగర్ లో జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ లో చదివాడు. తర్వా త సివిల్స్ కోసం ప్రయత్నించా డు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన సాయికిరణ్ అమ్మ నాన్న, అక్క – బావ, మే నమామ ప్రోత్సాహంతో పట్టు దలతో కష్టపడి చదివాడు. మొదటి ప్రయత్నంలోనే సివి ల్స్ సాధన లక్ష్యంగా యుపి ఎ స్సి పరీక్షలకు సిద్ధమయ్యాడు. ప్రిలిమ్స్ లో విఫలమైనా నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించి రెండవసారి సత్తా చాటి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరాడు. ఈ సంద ర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ యువత కష్టప డి పట్టుదలతో చదివితే ఎంత టి లక్ష్యాన్ని అయినా చెదించ వచ్చు అని చెప్పాడు. ఇంతటి దేశ స్థాయిలో వెలుబడిన ఫలితాల్లో మన ఆదిలాబాద్ జిల్లా నుండి నోముల సాయికి రణ్ ఎంపిక కావడం పట్ల కు టుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు జిల్లా వాసులు అం దరూ హర్షం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

మొదటిపేజీ తరువాయి..

కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

మొదటిపేజీ తరువాయి..

పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967